వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సీమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సీమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 120 విశాఖపట్నం, 18 ఫిబ్రవరి 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

విజయవంతంగా గ్లోబల్ టెక్ సమ్మిట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్లోబల్ టెక్ సమ్మిట్ ఈవెంట్ సిరీస్ టెక్నాలజీ భవిష్యత్తును రూపొందించడానికి ఒక వేదిక అని గ్లోబల్ టెక్ సమ్మిట్ కో-కన్వీనర్ మరియు పల్సస్ గ్రూప్ సిఇఒ డాక్టర్ క్రిసుబాబు గేదెల అన్నారు. విశాఖపట్నంలో గ్లోబల్ టెక్ సమ్మిట్ రెండో రోజు శుక్రవారం వివిధ సెషన్లను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేదెల క్రిసుబాబు మాట్లాడుతూ "ఇండియన్ ఏంజెల్ నెట్‌వర్క్, న్యూయార్క్ ఉక్కుటీ ఫోరమ్‌లు, హైదరాబాద్ ఏంజెల్స్, USA నుండి ఫినాకిల్ సాస్ IT సర్వీసెస్ ఫండింగ్ వంటి ప్రైవేట్ ఈక్విటీ పెట్టుబడిదారులు వారి వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి విస్తరించడానికి నిర్ణయించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇతర పెట్టుబడిదారుల మద్దతు లభించడం సమ్మిట్ లక్ష్యం నెరవేరిందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్, ఫిన్‌టెక్ అంశాలను గ్లోబల్ టెక్ సమ్మిట్ కవర్ చేసిందని తెలిపారు. ఆయా రంగాలకి చెందిన ప్రపంచ ప్రముఖ నిపుణుల నుండి కీలక ప్రసంగాలు, ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ అవకాశాలను ప్రదర్శించామని తెలిపారు.

గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్ అనేది టెక్నాలజీపై ఆసక్తి ఉన్న ఎవరికైనా పరిశ్రమలోని అత్యుత్తమ వ్యక్తుల నుండి నేర్చుకోవడానికి అద్భుతమైన అవకాశమని తెలిపారు. విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు , పెట్టుబడిదారులు, అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లకి ఈ సిరీస్‌లో ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాల ప్రముఖ వ్యక్తులతో కనెక్ట్ అయ్యే అవకాశంని గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్‌లోని కల్పిస్తున్నామని చెప్పారు. ఆసియా, యూరప్, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా దేశాల ప్రతినిధులు సమ్మిట్‌లో భాగస్వాములయ్యారని వివరించారు.

గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో ప్రదర్శన కోసం దాదాపు 20 స్టార్టప్‌లు ఖరారు కాగా, దాదాపు 100 స్టార్టప్‌లు సమ్మిట్‌లో తమ అవిష్కరణలను ప్రదర్శించాయని తెలిపారు. వివిధ పెట్టుబడిదారుల నుండి నిధులను సేకరించేందుకు స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలకు గ్లోబల్ టెక్ సమ్మిట్ వేదికగా మారుతోందని చెప్పారు. 2023 సంవత్సరంలో రియాద్, సియోల్, టోక్యో, రోమ్, పారిస్, న్యూయార్క్, మెల్‌బోర్న్, బీజింగ్, లండన్, టోక్యో, న్యూఢిల్లీతో సహా జి20 దేశాలలో గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్ ఈవెంట్‌లు నిర్వహించామని తెలిపారు. గ్లోబల్ టెక్ సమ్మిట్ సిరీస్ అనేది జి20-ప్రాయోజిత టెక్ ఈవెంట్‌ల సిరీస్‌లలో భాగంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇది టెక్నాలజీలో లేటెస్ట్ ట్రెండ్స్, డెవలప్‌మెంట్ గురించి చర్చించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆలోచనాపరులు, ఆవిష్కర్తలు వ్యవస్థాపకులను ఒకచోట చేర్చుతుందని చెప్పారు. నూతన ఆవిష్కరణలు, పరస్పర సహకారం, పరిశ్రమల వృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించిన కన్వర్జెంట్ టెక్నాలజీల సిరీస్ ఇదని క్రిసుబాబు తెలిపారు. ఆలోచనలను పంచుకోవడానికి, ఇతరుల నుండి నేర్చుకునేందుకు, లైఫ్ టైమ్ సహకారం అందించే ఒక వ్యవస్థని నిర్మించే ఫ్లాట్ ఫాం అని వివరించారు.

గ్లోబల్ టెక్ సమ్మిట్ రెండోరోజు పశుసంవర్ధక, మత్స్య మరియు పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి సీదిరి అప్పల రాజు మాట్లాడారు.

డెయిరీ డెవలప్‌మెంట్ రంగం పాల ఉత్పత్తిని పెంచడం, పాల నాణ్యతను మెరుగుపరచడంలో సాంకేతికత కీలక పాత్ర పోషించింది. మానవ ప్రమేయం లేకుండా ఆవులను పాలు పితికే యంత్రాలను ఉపయోగించడం వల్ల కూలీల ఖర్చులు తగ్గడం, సమయం ఆదా అవుతోంది. ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ టెక్నాలజీలో పురోగతి పాలు..ఇతర పాల ఉత్పత్తుల యొక్క షెల్ఫ్ జీవితాన్ని పొడిగించింది, వాటిని వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేలా చేసింది.

ఫిషరీస్ రంగం చేపలను పట్టడం, ప్రాసెస్ చేయడం, మార్కెట్ చేయడం వంటి వాటిని అందుబాటులోకి వచ్చిన సాంకేతిక విప్లవాత్మకంగా మార్చింది. సోనార్ టెక్నాలజీ, %ఱూ% , శాటిలైట్ ఇమేజింగ్‌లో పురోగతి మత్స్యకారులు చేపలను గుర్తించి పట్టుకోవడంలో సహాయపడింది. చెరువులలో చేపల పెంపకంతో కూడిన అక్వాకల్చర్ వల్ల సముద్ర ఆహారానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో సహాయపడింది. ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, టెక్నాలజీ అభివృద్ధి వల్ల చేపల ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా

(మిగతా 2లో)

ఆధ్యాత్మిక చింతనతోనే భక్తి భావం పెంపొందుతుంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అధ్యాత్మిక శక్తి కేంద్రము గా భారత్ రూపాంతరం చెందుతుందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై శ్రీనివాస్ రావు అన్నారు.

శుక్రవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, వైజాగ్ జర్నలిస్ట్ లు ఫోరమ్ సంయుక్తంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న మహాశివరాత్రి పర్వ దినం మహోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు కమిషనర్ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ చెడు పై ఎప్పుడూ మంచి గెలుస్తూనే ఉంటుందని అన్నారు. మంచి దైవంతో సమానమని,ప్రతీ మనిషిలో దైవత్వం ఉంటుందని తెలిపారు.

శివరాత్రి పండుగ సందర్భంగా బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విద్యాలయం, వి.జే.ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో నభ జలలో భక్తి భావాన్ని పెంపొందించేందుకు ఒక మంచి కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు అలాగే ఈ కార్యక్రమంలో తాను కూడా భాగమైనందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం ప్రతినిధి రమా మాట్లాడుతూ ప్రతి ఏటా వి.జే.ఎఫ్ తో కలసి తాము అన్ని పండగలను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఇలా కలిసి పండుగ నిర్వహించడం ఆనవాయితీగా మారిందని పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగే మహా శివరాత్రి పండగను కూడా కలిసి నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ప్రస్తుతం భారత దేశంలో మూడావారాలు ఎక్కువ వైపోయాయన్నారు. ఇక్కడ యోగ్యమైన జ్ఞానం ఉన్నప్పటికీ ప్రజలు దానికి దూరంగా ఉంటున్నారని చెప్పారు.

దేశంలో 33కోట్ల దేవతల ఆలయాలున్న శివాలయానికి మాత్రం చాలా ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవాలి అంటే అధ్యాత్మిక శక్తి చాలా అవసరమని, దేవుని పై మనకు లగ్నం చేయాలిసిన అవసరం కూడా ఉందన్నారు.

ప్రస్తుతం దేశంలో రాజయోగం నడుస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 18న ప్రజాపిత బ్రహ్మకుమారీస్ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు శివరాత్రి పండగను వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, వి జె ఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ బ్రహ్మకుమారీయ విశ్వరీయ విశ్వవిద్యాలయం , ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గత కొనేళ్లుగా అన్ని పండగలను సంయుక్తంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే శివరాత్రి పండగను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 17 నుంచి 19 వరకు మూడు రోజులపాటు విశాఖలో ఈ పండుగను వైభవో పేతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు.

గౌరవ అతిథులుగా నెడ్ క్యాప్ చైర్మన్ నాడ్ వైసిపి ఇన్చార్జ్ కేకే రాజు, వివంఆర్డిఏ చైర్ పర్సన్ అక్రమాని విజయనిర్మల, జెడి లక్ష్మీనారాయణ ఇలా పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. మహారాణిపేట అలాగే ఆఫీషియల్ కాలనీలో కలబ్రాంచ్ లలో ఈ పండుగను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఈ సందర్భంగా వైద్యనాథ జ్యోతిర్లింగ దివ్యదర్శనము, అధ్యాత్మిక చిత్ర ప్రదర్శన, ఉపవాస జాగరణ పై అవగాహన కలిగించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు

(మిగతా 2లో)

నవీన్ పట్నాయక్- కంటతడి...

12 దేశాల సాంతజనం ఎదుట అనూహ్య ఉద్వేగం...

నవీన్ పట్నాయక్ పెళ్లాంపిల్లలు, కుటుంబం ఎవరూ లేరు పైరవీలు, పెత్తనాల భయంతో తన బంధుగణాన్ని కూడా దగ్గరకు రానివ్వడు ఎప్పుడూ తన మొహంలో ఎమోషన్స్ కనిపించవు ఉన్నతాధికారులు, తన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో కూడా ఎంత మాట్లాడాలో అంతే మాట్లాడతాడు. ఎవరూ తన దగ్గర సర్కిల్‌లోకి వెళ్లరు తను కూడా పని ముగిసిందంటే చాలు, ల్యాప్ టాప్ తీసుకుని, ఓ సిగరెట్ పాకెట్‌తో బెడ్ రూంలోకి వెళ్లిపోతాడు. అత్యవసరమైతే తప్ప ఇక ఎవరూ తనను డిస్టర్బ్ చేయడానికి వీల్లేదు.

ఎంత కఠిన హృదయుడో కదా అనిపిస్తోందా..? ఏ బంధాలూ లేకుండా, సంపాదన కక్కుర్తి లేకుండా వ్యవహరిస్తున్నాడు కాబట్టే పాతికేళ్లుగా తనను ఎవరూ ఆ సీఎం కుర్చీ మీద నుంచి ఇంచ్ కూడా కదిలించలేక పోతున్నారేమో ఐనా రాతి లోపల కూడా కొన్నిసార్లు జల ఉంటుంది. నవీన్ కూడా అంతే నిర్వికారంగా కనిపించే ఆయన పన్నెండు దేశాలకు చెందిన ప్రవాస ఒడిస్సీల ఎదుట వేదిక మీద కన్నీళ్లు పెట్టుకున్నాడు. అసలు అనేక ఎత్తుపల్లాల నడుమ కూడా ఏ ఎమోషన్ చూపించని ఆయన కన్నీళ్లు పెట్టుకోవడాన్ని చూసి ఒడిశా నుంచి వెళ్లిన ఉన్నతాధికారుల బృందం ప్లస్ వేలాది మంది ప్రవాస ఒడిస్సీలు విస్తుపోయారు విషయం ఏమిటంటే?

కిసన్ శేషదేవ్ సంబల్‌పూర్ జిల్లాకు చెందిన ఓ గిరిజన కుటుంబం చిన్నప్పుడు ఏడాది వయస్సున్నప్పుడే తల్లిని కోల్పోయాడు 2006లో తండ్రి తీవ్ర అనారోగ్యం పాలైతే కిసన్ కూలీ పని చేయాల్సి వచ్చింది. 2012లో తండ్రిని కూడా కోల్పోయాడు అప్పటికి తనకు పద్దెనిమిదేళు రెండేళ్ల క్రితం అక్కను కూడా పొగొట్టుకున్నాడు ప్రస్తుతం అనాథ.

చిన్నప్పటి నుంచీ మెరిట్ స్టూడెంట్ ప్రతి పరీక్షలోనూ తనే టాప్. 2005లో ఉత్తమ విద్యార్థి అవార్డు తీసుకుని నవోదయ ఎంట్రన్స్‌లో టాపర్‌గా నిలిచి, ప్లస్‌టూ వరకు అక్కడే చదివాడు. తరువాత 2012లో National Entrance Screening Test (NEST) రాశాడు 17వ ర్యాంకు కానీ ఆ సంవత్సరమే తండ్రి చనిపోయాడు. 2013లో మళ్లీ రాశాడు, ఆసారి 15వ ర్యాంకు, NISER లో అయిదేళ్ల ఎంఎస్సీ ఇంటిగ్రేటెడ్ కోర్సులో చేరాడు.

2018 ఒడిశా నాలెడ్జ్ హబ్‌లో ఓ పెద్ద మీటింగ్ విద్యావేత్తలు, మంత్రులు, ఉన్నతాధికారులు, టెక్నిషియన్స్ ఉన్న ఆ మీటింగును ఉద్దేశించి ప్రసంగించాలని నవీన్ పట్నాయక్ ఈ కిసన్‌ను ఆహ్వానించాడు. అప్పట్లో స్లిప్పర్లు, మాసిపోయిన బట్టలు, చేతిలో ఓ డొక్కు నోకియా ఫోన్‌తో ఉన్న కిసన్ భుజం తట్టి ఒక ఐఫోన్ కానుకగా ఇచ్చాడు. తరువాత కిసన్ జర్మనీలోని Gottingen లోని జార్జ్-అగస్ట్ యూనివర్శిటీలో చేరాడు. పీహెచ్‌డీ చేశాడు. ఇప్పుడు తను అక్కడే కెమికల్ సైంటిస్టు.

గత నెల చివరివారంలో పట్నాయక్ రోమ్ వెళ్లాడు. దాదాపు 12 యూరప్ దేశాలకు చెందిన ప్రవాస ఒడిస్సీలను పిలిచారు ఓ మీటింగుకు శేషదేవ్ కూడా జర్మనీ నుంచి రోమ్ వెళ్లాడు. అందరి ఎదుట శేషదేవ్‌కు కాసేపు మాట్లాడే చాన్స్ దొరికింది. తన చేతిలోని ఐఫోన్ పైకి లేపి, ఊపుతూ ఇదేమిటో తెలుసా అంటూ ముఖ్యమంత్రి తనకు ఏయే సందర్భాల్లో ఎలా అండగా నిలిచాడో ఎమోషనల్‌గా చెబుతూ పోయాడు.

"నాకు సార్ చెప్పింది ఒకటే. పది మందికీ ఉపయోగపడు అన్నాడు. పదే పదే అదే గుర్తొస్తుంది. మా ఊళ్లో 170 మంది పిల్లలకు కోచింగ్ సెంటర్ పెట్టించాను. 30 లక్షలతో ఇల్లు కట్టాను. నథింగ్ నుంచి నన్ను ఎవరీ థింగ్ స్టేజికి తీసుకొచ్చారు సీఎం తిరిగి వచ్చేస్తాను, ఓ పెద్ద ఫార్మస్యూటికల్ కంపెనీ పెడతాను ఒడిశాలో నాకు ఎవరూ లేరు సార్, అందరినీ కోల్పోయాను, అయితే ఏమిటి సార్, మీరున్నారు, మీరే నా తండ్రి" శేషదేవ్ ముగించాడు. అదుగో అప్పుడు ఏ ఫ్యామిలీ బంధాలు లేని ఆ పట్నాయక్ కంటి నుంచి బొటబొటా కన్నీళ్లు రాలాయి. ఆ ఎమోషన్ పేరు అనందమే.

ఇందులో ఏముంది అనకండి. మనసంతా పాజిటివిటీని నింపే ఇలాంటి వార్తలు చదవాలి. ఖచ్చితంగా చదవాలి. ఓ గిరిజన విద్యార్థి కష్టనష్టాల జీవనప్రయాణం ఇది రాజకీయ నాయకులందేనే హార్డ్ కోర్ అండ్ నొటోరియస్ అనే భావన బలంగా ఉన్న ఈ రోజుల్లో పట్నాయక్ వంటి నేతలూ ఉంటారని తెలియాలి. ప్రతి కఠినమైన గుండెలో కూడా తడి ఉంటుందనీ, అది కొన్నిసార్లు కంటికట్టలు తెంచుకుని బయటికి దూకుతాయని కూడా తెలియాలి.

ఇలాంటి వాళ్ళు కావాలి మన దేశానికి,తరాలు సంపద కూడబెట్టే వాళ్ళు కాదు. ఎన్నారా.. చూసారా. ఇంకోసారి చదవండి,వీలైతే ఇతరులకు చెప్పండి.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక
తెలుగు బ్రాహ్మణ వధూవరుల
వివాహ పరిచయ కార్యక్రమం
విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం
9-3-16, పిఠాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది : 19-02-2023, (ఆదివారం)
సమయం : మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.
శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు,
హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై,
బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ
నగరాలలో పనిచేస్తున్న సుమారు
400 మంది వధూవరుల వివరములతో...
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283

(మొదటి పేజీ తరువాయిలు)

విజయవంతంగా గ్లోబల్ టెక్ సమ్మిట్

రవాణా చేయడం, మార్కెట్ చేయడం సాధ్యపడింది.

టెక్నాలజీని వాడుకోవడం వల్ల పశుపోషణ, పాడిపరిశ్రమ అభివృద్ధి, చేపల పెంపకం రంగాలలో ఉత్పాదకత మరియు సామర్థ్యాన్ని పెంచాయి. జంతు సంక్షేమాన్ని మెరుగుపరిచాయి. పర్యావరణ ప్రభావాలను తగ్గించి, ఆహార భద్రతను మెరుగుపరిచాయి. వ్యవస్థాపకులు, చిన్న వ్యాపారులకు కొత్త అవకాశాలను సృష్టించారు.

పబ్లిక్ ఫండింగ్-జనరిక్ ఔషధాలు

సమ్మిట్‌లో వైద్య ఆరోగ్య రంగంపై ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టివి నారాయణ మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ప్రజలు చికిత్సలు, ఔషధ అధిక ధరలతో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఆరోగ్య బీమా లేని నిరుపేద ప్రజలు వైద్యసేవలకు దూరం అవుతున్నారు. ఈ కారణాలు అకాల మరణానికి దారితీస్తాయి. పరిశోధన, అభివృద్ధితో సహా ఔషధం యొక్క అధిక ధరకు అనేక కారణాలు ఉన్నాయి. ఖర్చులు, మార్కెటింగ్ ఖర్చులు, పేటెంట్ రక్షణలు వంటివన్నీ ఔషధాలు అధిక ధరలు కావడం కారణం. డిమాండ్ మేరకు నూతన ఆవిష్కరణలు ఒక మార్గాన్ని కనుగొనాలి. ఈ సమతుల్యతను సాధించడానికి ఒక మార్గం జెనరిక్ ఔషధాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం. బ్రాండెడ్ ఔషధాల కంటే జనరిక్ ఔషధాలు తక్కువ ధరలో లభిస్తున్నాయి. ఇవి పేదలకి చేరాలి. పబ్లిక్ ఫండింగ్ ద్వారా కొత్త ఔషధాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం మరొక పరిష్కారంగా కనిపిస్తోంది. ఇది పరిశోధన మరియు అభివృద్ధి ఖర్చులను తగ్గించడంలో సహాయపడుతుంది. ఫార్మాస్యూటికల్ పరిశ్రమలో పారదర్శకత, పోటీని పెంపొందించే విధానాలకు, అలాగే ఔషధాల ధరలు న్యాయంగా మరియు సహేతుకంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి కూడా మేము మద్దతు ఇవ్వాలి అని ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టివి నారాయణ అన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే భక్తి భావం పెంపొందుతుంది

వెల్లడించారు. సమావేశంలో బ్రహ్మకుమారీయ విశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి శివ లీలా, విజేఎఫ్ ఉపాధ్యక్షులు నాగరాజ్ పట్నాయక్, ట్రెజరర్ పి ఎన్ మూర్తి, కమిటీ సభ్యులు ఎమ్మెస్సార్ ప్రసాద్, ఈరోతి ఈశ్వర రావు, మాధవ్, గిరి ,తదితరులు పాల్గొన్నారు.

9వ వార్డులో ఎమ్మెల్సీ ఎన్నికలకు టీడీపీ ప్రచారం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 9వ వార్డు, విశాలాక్షి నగర్, సంజీవి నగర్, ఎస్సీ ఎస్టీ కాలనీ, చలపతి నగర్ లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి నెల 13 వ తేదీన పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని శుక్రవారం తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు 9 వ ఇంచార్జి బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలిసి మ్మెల్సీ అభ్యర్థి డాక్టర్. వేపాడ చిరంజీవి రావు ను గెలిపించాలని కరపత్రాలు పంచిపెట్టి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టభద్రులతో బుడుమూరి గోవింద్ మాట్లాడుతూ ఈ తుక్లక్ పరిపాలన తో ప్రజలు విసుగు చెందరని నిలకడలేని పాలనా చేస్తున్నారని. నిత్యావసర వస్తువులపై అధిక ధరలు పెంచరాని, పన్నుల పేరుతో ప్రజలను అవస్థలు పెడుతున్నారని రానున్న రోజుల్లో జగన్ కు తగిన బుద్ధి ప్రజలే చెప్తారని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో 12 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైగింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, 9 వ వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకటరావు, 12 వ వార్డు అధ్యక్షులు గాడి సత్యం, 10 వ వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు,9 వ వార్డు ఎస్టి సెల్ అధ్యక్షులు రవి రామావత్, చంటి రాజు, పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శులు నల్ల ఈశ్వరరావు, బట్టనా రాంబాబు, యూనిట్ ఇంచార్జ్ పకీర్, శంకర రావు పెద్ద, శ్రీమన్నారాయణ, నియోజకవర్గం యూవత కార్యదర్శి, సెయ్యాద్రి శ్రీను, అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ఆవిష్కరించిన నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్ ను నగర మేయర్ గెలగాని హరి వెంకట కుమారి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె చాంబర్లో శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మార్చి నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులపాటు విశాఖ కళాకారుల క్రికెట్ టోర్నమెంట్ జ్ఞానపురం గోల్డెన్ జూబ్లీ స్కూల్ నందు నిర్వహించేందుకు నేడు బ్రోచర్లను ఆవిష్కరించడం జరిగిందని, ఇందులో విశాఖ నగరం నుండి వివిధ రంగాలకు చెందిన కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ బాబాల శ్రీనివాసరావు, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీను బాబు, కళాకారుల సంఘం అధ్యక్షుడు జనార్దన్, విష్ణు పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ యాదవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రితో భేటీ అయిన జమ్మాన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ .జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి కార్యాలయపు పిలుపు మేరకు నేడు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంనకు హాజరవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశమునకు టిడ్కో ఛైర్మెన్ .జమ్మాన ప్రసన్న కుమార్ నేడు మునిసిపల్ శాఖా మాత్యులు అదిమూలపు సురేష్ మునిసిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శ్రీలక్ష్మి టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ ఐ ఏ ఎస్ గార్ల తో కలిసి సమావేశంనకు హాజరు.ఈ సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమములో భాగముగా పి.యం.ఏ.వై - వై.ఎస్.ఆర్ జగనన్న నగర్ జం3 గృహ నిర్మాణం పథకం లో భాగముగా రాష్ట్రములో వివిధ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు నగర పంచాయతీ లలో సుమారుగా 2 లక్షలు 62 వేల 500 గృహాలకు సంబంధించి అమలు జరుతున్న తీరును అదే విధముగా నేటివరకు సుమారుగా 45 వేలు గృహ ప్రవేశాలు జరిగినటువంటి ప్రాంతాలు మరియు విధానమును, రాబోయే మార్చ్ -2023 నాటికి మరొక లక్ష వరకు గృహ ప్రవేశాలు ప్రారంభోత్సవం చేసేందుకు సిద్ధముగా ఉన్నటువంటి ప్రాంతాలు గృహ సముదాయాలలో మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తము ఖర్చు చేయబోతున్నటు వంటి అర్థికమొత్తము, ప్రాంతాల వారీగా చేపట్టిన పనులు గురుంచి సంభందిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రికి నివేదిక రూపంలో వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఛైర్మన్ అధికారుల ద్వారా నేటివరకు జరిగినటువంటి టిడ్కో గృహ ప్రవేశాలు తీరును తెలుసు కున్న తరువాత సంతృప్తిని వ్యక్తం చెయ్యడం జరిగింది. ముఖ్యమంత్రి వర్యులు మాట్లాడుతూ పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్లలో ఏటువంటి జాప్యం జరగకుండా చూడాలని,నాణ్యత మౌలిక సదుపాయాల కల్పన విషయం లో ఏటువంటి రాజీపడకుండా పని చురుగ్గా జరిగే విధముగా చూడాలని ఆదేశించడం జరిగింది.రాబోయే మార్చ్ 2023 నాటికి పూర్తి స్థాయిలో అన్ని ప్రాంతాలలో నకల నదుపాయాలతో గృహాల అందించేందుకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా లక్ష్యాలను పూర్తి స్థాయిలో అధిగమించేలా సంభందిత కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారితో ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకొని నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చెయ్యడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో టిడ్కో రాష్ట్ర కార్యాలయపు ఇంజనీర్స్ ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది.

సి & డి వ్యర్థాలను తొలగించండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాపులుప్పాడ డంపింగ్ యార్డు రహదారిలోని సి%డి% వేస్తున్న యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కాపులుప్పాడ డంపింగ్ యార్డు, బీచ్ రోడ్డు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాపులుప్పాడ డంపింగ్ రహదారిలోని సి&డి వ్యర్థాలను తొలగించాలని, ప్రధాన గేటు వద్ద వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, ఆ ప్రాంతంలో పిచ్చి మొక్కలు తొలగించి, సుందరీకరణ కొరకు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని, కాపులుప్పడ యార్డులో రాక్ పేకర్స్ నివాసం ఉంటున్నారని వారిని వెంటనే ఖాళీ చేయించాలని, ఇక్కడ ఉన్న "వే బ్రిడ్జ్" ని అధునీకరించాలని, పై ఓర్లేజి వలన "వే బ్రిడ్జ్"లో అప్పుడప్పుడు సాంకేతిక ఇబ్బందులు వస్తున్నందున ఇపిడిసిఎల్ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆమోదించిన పార్కును త్వరితగతిన అధునీకరించి అభివృద్ధి చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు.

అనంతరం ఇస్కాన్ టెంపుల్, సాగర్ నగర్, గుడ్లవాని పాలెం, సీత కొండ వ్యూ పాయింటు, ఎయు ఇన్ గేటు వద్ద జరుగుతున్న ఇంజనీరింగ్ సుందరీకరణ పనులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాలలో ఇంజనీరింగ్ పనులు సరిగా నిర్వహించక పోవడం పై సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జి-20 సదస్సుకు వ్యవధి తక్కువ సమయం ఉన్నందున పనులలో ఆలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.ఎస్.ఎల్ శాస్త్రి, డిడిహెచ్ ఎం. దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎఎంఓహెచ్ డాక్టర్ ఎస్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిఇఇ, సహాయక ఇంజనీర్లు, ప్రజా ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ కోసం అమర్నాథ్ ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కశింకోట మేజర్ పంచాయతీ నారాయణ మూర్తి కళ్యాణ మండపంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం శుక్రవారం జరిగింది. కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర భారీ పరిశ్రమల పెట్టుబడులు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కశింకోట 1,2,3,4 బయ్యవరం, జమ్మాదులపాలెం, వెదురపర్తి, వీననుపేట సచివాలయల గృహ సారథులు, కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.అదే విధంగా మండలంలో త్యాగాద ఎస్ ఆర్ గార్డెన్స్ లో మొత్తం 13 సచివాలయల గృహ సారథులు కన్వీనర్లు సర్పంచులు ఎంపీటీసీలు తో మంత్రి అమర్నాథ్ శుక్రవారం ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా శ్రీ సీతం రాజ్ సుధాకర్ గార్ని మొదటి ప్రాధాన్యత ఓటు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడికొని ఉన్న పెద్దలు బాధ్యత తీసుకోవాలని మార్చి 13న మార్చి ఉదయం 8 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు..రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నామని అన్నారు.. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఇల్లు లేని పేదవారు ఉండకూడదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎవ్వరికీ ఇంత పెద్ద ఎత్తున ఇల్లు మంజూరు చేయలేదని అన్నారు.. వైఎస్ఆర్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమం చూడలేక మాపై బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారు.అన్నారు గతంలో తెలుగుదేశం పార్టీ చేసే మోసాలను జగనన్న మా నమ్మకం కార్యక్రమంలో కరపత్రం పంపిణీ చేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకొని వారు అనుమతితో వారి ఇంటి డోర్ పై స్టిక్కర్ అంటించాలన్నారు వైయస్సార్ పార్టీ ఒక రసీదు బుక్కును తయారుచేసి వాటిపై వైయస్సార్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు సంతృప్తి పొందినట్లయితే వారి ద్వారా వీడియో తీయించి అధికారులకు తెలియపరచాలన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ లో ఐదున్నర లక్షల మంది రథసారదులు ఉన్నారని అన్నారు మార్చి నెల పెన్షన్లకు వాలంటీర్లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా వెళ్లాలి అమర్నాథ్ గారు అన్నారు.. కరోనా కాలంలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పథకాలు ఎక్కడా ఆపలేదని అన్నారు.. ప్రతి ఇంటికి వైయస్సార్ కిట్టు అందించాలన్నారు ఈ కార్యక్రమం 90 రోజులు చేయాలన్నారు..

ఈ కార్యక్రమంలో కశింకోట జడ్పిటిసి దంతలూరి దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట సర్పంచ్ మంత్రి జయ రజని, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు గొల్లవిల్లి శ్రీనివాసరావు,మలసాల కిషోర్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి,%కూవీజ% వైస్ చైర్మన్ కరకా సోమనాయుడు, కశింకోట వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు,కశింకోట వైస్ ఎంపీపీ మీనా గణేష్,దాసరి బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు,పాల్గొన్నారు..

పంచాంగం

శనివారం 18-02-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : బ. త్రయోదశి సా. 06.26
నక్షత్రం : ఉత్తరాషాఢ సా. 04.17
వర్జ్యం : రా. 08.00 ల 09.28 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

యజ్ఞభూమిగా మారిన కురుక్షేత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేద ధ్వనితో కురుక్షేత్ర ప్రాంతం పరవశిస్తోంది. విశాఖ శ్రీ శారదాపీఠం పర్యవేక్షణలో గుంతి ఆశ్రమ నిర్వహణలో కొనసాగుతున్న శ్రీ లక్ష చండీ మహా యజ్ఞంలో 2వేల మందికిపైగా పండితులు నిర్వీరామంగా వేద మంత్రాలను పఠిస్తున్నారు. శుక్రవారం కూడా మహా యజ్ఞం విజయవంతంగా కొనసాగింది. యాగశాలలో పూజలు అందుకుంటున్న చండీ మాత ఏడో రోజు పురుషూతికా దేవి అవతారంలో దర్శనమిచ్చింది. అమ్మవారి విశేష అలంకరణకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర, గుంతిమాత పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. మరోపక్క చండీ మాతను ఆరాధిస్తూ 6900 పారాయణ హోమాలు నిర్వహించారు. యజ్ఞంతో పాటు ఒకే సమయంలో సప్తశతీ పారాయణ కూడా చేపట్టారు. చారిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబోయే ఈ మహా క్రతువును దిగ్విజయంగా పూర్తి చేయాలని పండితులు స్వరూపానందేంద్ర స్వామి సూచించారు. అత్యంత నియమ నిష్టలతో వ్యవహరించాలని, ఉత్తర భారత దేశం పండితులను సమన్వయపరచుకోవాలని తెలిపారు.

వికసించిన కృష్ణ కమలం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం పట్టణ పోలీస్ స్టేషన్ వీధిలోని వంగల స్వాతి, దాలినాయుడు పూల తోటలో కొరవ పాండవ పువ్వుగా పిలువబడే కృష్ణ కమలం శుక్రవారం వికసించింది. మనిషికి ప్రకృతికి విడదీయలేని బంధం ఉంది. ఈ ప్రకృతిలో మనకు తెలిసిన అద్భుతాలు కొన్ని ఉంటే.. తెలియనివి ఎన్నో ఉన్నాయి. కొన్ని అద్భుతాలు మతపరమైన ప్రాముఖ్యతను కూడా కలిగిఉన్నాయి. హిందూ ధర్మంలో పంచమవేదంగా భ్యాగిగాంచిన మహాభారతం మొత్తం ఒక పుష్పంలో ఉందట.. ఎంతో అందంగా కనిపించి కమువిందు చేసే ఈ పువ్వులో అనేక రహస్యాలు దాగి ఉన్నాయట.. వాడుకభాషలో ఎక్కువా ఈ పుష్పాన్ని కొరవ-పాండవ పువ్వు అని పిలుస్తారు. కృష్ణ కమలం అని కూడా మరో పేరు ఉంది.మూడేళ్లకు ఒకసారి వికసించే ఈ కృష్ణ కమలం మొత్తం మహాభారత కథని వివరిస్తుందట. మహాభారత కాలంలోని అన్ని ముఖ్యమైన పాత్రలు ఇందులో ఉన్నాయని నమ్ముతారు. కౌరవులు, పాండవులు, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, శ్రీకృష్ణుడు అందరూ ఈ పుష్పంలో ఉన్నాటట. ఎలాగంటే..? ఈ పుష్పం చుట్టూ పునస్సని తీగవంటి పెటల్స్ లేదా రేకులు సంఖ్య 100, ఇవి కౌరవులకు చెందినవి. ఆపైన ఐదు రెక్కలుంటాయి. వీటిని పాండవులకు చిహ్నంగా భావిస్తారు. ఆ ఐదు రెక్కలపై మూడు రెక్కలు కొలువై ఉన్నాయి. వాటిని బ్రహ్మ, విష్ణు, మహేశ్వర్లుగా అభివర్ణిస్తారు. మధ్యలో సుదర్శన చక్రం ఉంటుంది. ఇది శ్రీకృష్ణుడికి ప్రతీకగా భావిస్తారు.

సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ ధర్నా

అరిలోవ, (విశాఖ సమాచారమ్): చినగదిలి తహసిల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన చేపట్టారు. ప్రతినెల 1వ తేదీకి జీతాలు చెల్లించాలని, సి పీ ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉన్నత పాఠశాలలో 3'4'5 తరగతుల ఎలీనాన్ని ఆపాలని, వివిధ యాప్ పేరుతో ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలని, ఉపాధ్యాయులకు శాశ్వత ప్రాతిపదిక ప్రమోషన్ ఇవ్వాలని, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు జరపాలని, పెండింగ్ లో ఉన్న 3 డిఏలను వెంటనే ప్రకటించాలని, ఉపాధ్యాయుల పిఎఫ్ ఏపీజిఎల్ఐ చెల్లింపులు వెంటనే చేయాలని. తదితర సమస్యల సాధనకై నిరసన చేపట్టి చినగదిలి తహసిల్దారు ఎన్. రమణయ్య వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొటాన శ్రీనివాస, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర కౌన్సిలర్ శ్యామ్ కుమార్, కార్యదర్శులు కె సునీత, యు నీరజ, సిహెచ్ దయానిధి మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

శనివారం 18-02-2023

పరమపవిత్రం శివరాత్రి

1.లింగార్చన అనగా నేమి?

జ) మనలో లింగశరీరమనగా సూక్ష్మ శరీరం అనగా అంతఃకరణాలు కనుక మనసారా చేసే అర్చన " లింగార్చన "అంటారు.

2) లింగం అనగానేమి?

జ) లీనం గమయతీతి లింగం.

దేనియందు సమస్తమూ లయమునొంది మరల పుట్టుచున్నదో అదే లింగమ్. ఈ చరాచరాత్మక విశ్వమే లింగము / లింగస్వరూపం.

అదే పరమాత్మకుగుర్తు.(ఒక దేశానికి జెండా ఎలా ఒక గుర్తో, అలా పరమాత్మ కి గుర్తు లింగము.)ఆ చైతన్యమే" లింగం ". ఆచైతన్యాన్ని జ్యోతి అంటారు. అదే జ్యోతిర్లింగం.

3. బేరార్చన అనగానేమి?

జ) బేరము అనగా " విగ్రహరూపం " విగ్రహరూపంలో అర్చించడమే" బేరార్చన "

4) శివునికి మహాదేవ, దేవదేవ అని ఎందుకు పేరు?

జ) సర్వదేవతాశక్తి శివునిదే. అంతేకాక మనం తప్పు చేస్తే దేవతలు శిక్షిస్తారు. దేవతలు తప్పు చేస్తే శివుడు శిక్షిస్తాడు.

అందుకు దేవదేవుడు, మహాదేవుడు,

5) బాణం అనగా నేమి?

జ) పానవట్టం లేని లింగంను బాణం అంటారు

6. దానికాలేని పేరు ఎలా వచ్చింది?

జ)బాణాసురుడు మహా భక్తుడు. అతని పేరు మీదుగా ఆ పేరు వచ్చింది. అతను నర్మదా తీరంలో తవస్సు చేసినప్పుడు శివుడు అనుగ్రహించి, ఇక్కడ నదిలో లభించే లింగములకు నీ పేరుతో వ్యవహారింపబడతాయని వరం ఇచ్చాడు.అందుకు ఆ పేరు.

7) అవి ఎక్కడ దొరుకుతాయి?

జ) నర్మదా నదిలో

8) శబ్దలింగమనగా నేమి?

జ) అక్షరాల మాలాదైన ఓంకారమే శబ్ద లింగం.

9) సూర్యుడు ప్రత్యక్ష దైవం. ఎందుకు?

జ) రుద్రకళలు 11. అవే ఏకాదశ రుద్రులు. అలా 5 చోట్ల ఉంటాయి. అనగా 5ఐ55. ఈ 55 రుద్రకళలు సూర్యునిలో

ఉండటం మూలానా సూర్యుడు ప్రత్యక్షదైవమయ్యాడు.

(జఙ్జాసువుల కోసం :- ఆ 5 చోట్లు - అధిభౌతిక ప్రపంచంలోని 11 రుద్రకళలు),

(b) అధ్యాత్మ (శరీరంలో వ్యాపించిన 11 రుద్రకళలు),

(c) అధిదైవిక (సృష్టిలోని 11 ప్రకృతి దేవతలు వారే అధిదేవతలు),

(d) అధియజ్ఞ (యజ్ఞమునందు ఆరాధింపబడే 11 రుద్రకళలు), (e) అధ్యంతరక్త అనంతంగా వ్యాపించిన అంతరిక్షంలోని

11) రుద్రతేజోకళలు ఈ 55

కళలు ఒకేచోట ఉంటే లింగం ఉంటారు. అవి సూర్యునిలో ఉన్నాయి కనుక ఆ సూర్యలింగమే ప్రత్యక్ష దైవం.

10) రుద్రాభిషేకం ఎందుకు?

జ) 55 రుద్రకళలను కలిపి లింగంలో ఆవాహన చేయడానికి రుద్రాభిషేకం

11) గ్రహస్థితి సరిగ్గా లేకపోతే ఏ%శ% చెయ్యాలి?

జ) రుద్ర మంత్రాలలో 55 రుద్రకళలుంటాయి. వాటితో అభిషేకం చేసినప్పుడు, శక్తివంతమై, మన గ్రహస్థితినే మారుస్తాయి.

12.శివాలయాలలోనే నవగ్రహాలుంటాయి ఎందుకు ?

జ) గ్రహాలని ఆయా స్థానంలో పెట్టినవాడు శివుడు. శివుని పట్టుకుంటే గ్రహ బాధలుండవు. అందుకు శివాలయాల్లోనే నవగ్రహాలుంటాయి. గ్రహాలన్నీ లిఖితానుగ్రహాలే .

13)అన్ని లింగార్చనల్లోకి శివుడికి ఇష్టమైనదేది?

జ) ఆధ్యాత్మ లింగార్చన.

హృదయమునందు జ్యోతి రూపంలో ఉన్న లింగాన్ని ఆరాధించుట.

14. లింగోద్భవ కాలం లో బ్రహ్మ అసత్యం పలికాడు. అయినా బ్రహ్మకు , శివుడు వరం ఎందుకు ఇస్తాడు?

జ) విష్ణువు శివుని వద్దకు వెళ్లి, ఈశ్వర చిహ్నం గా బ్రహ్మ కి 5 ముఖములు ఇచ్చావు. అంతేకాక మొదటగా వచ్చిన దైవం అయిన బ్రహ్మను క్షమించమన్నాడు. బ్రహ్మ కూడా శరణు జొచ్చాడు.

15. మరి అప్పుడు శివుడు ఏం వరం ఇచ్చాడు ?.

జ) బ్రహ్మ కు యజ్ఞములో గురుస్థానము ఉండేట్టు వరమిచ్చాడు.

16. కామధేనువు కు శిక్ష ఏమిటి?

జ) ముఖంతో అసత్యం పలికినందుకు ఆ భాగానికి పూజ లేదని, పృష్ఠ భాగం సత్యం పలికినందుకు అదే ఆరాధనీయ స్థానమని చెప్పాడు.

17. మొగలి పువ్వు ను సంస్కృతంలో ఏమంటారు?

జ) కేతకి

18. దానికి శివుడు వేసిన శిక్ష ఏమిటి ?

జ) పూజకు పనికి రావని.

19. మొగలి పువ్వు ఏమని వేడెను?

జ) పరమశివుని వైన నిన్ను చూశాక కూడా నాకు ఇంకా దోషాలుంటాయా స్వామి అని ఆర్తి గా అడిగింది.

20.శివుడు ఎలా స్పందించాడు?

జ) సంతుష్టుడైన శివుడు నీవు పూజకు పనికిరావు కానీ స్త్రీ సింగలో అలంకారం లాగా, దేవతలకు ఛత్రం లాగా ఉండి సార్థకత పొందుతావన్నాడు.

బిర్లా మిత్రు, భాగ్యనగర్

చక్కగా మాట్లాడే కొత్త బిర్లా మిత్రు, మీరు మాట్లాడితే చాలు మీ మనసులు మాట వింటుంది.

www.birlamitra.com లో మీకు కావలసినది.

PUBLISITY

టెండర్ నోటీసు నెం: 22-సివిల్మెయింటెనెన్సు-ఇతరములు-ఇటి-2022-23 తేది : 13.02.2023

భారత రాష్ట్రపతి సేవలమైనందుకు/టెండర్ నెం: 22-సివిల్మెయింటెనెన్సు ఇటిఎస్-ఇటి-2022-23కు తేది : 16.03.2023 గం. 11.00 లకు మరియు బిడ్డు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము. పై పని ఒకటిలో/ రెండో వర్గపు కుటుంబ పేరు మరియు సమర్పించుటకు మరియు మాత్రమే. ఈ టెండరు కలిపిన మొత్తములో అర్హత ఉన్నదిగలదు. ఖరీదే లక్ష్య మొత్తములో అర్హత పత్రములు పరిగణించబడవు.

టెండరు కాలవ్యవధి వెల మరియు ధరావత్తు కలిపిన మొత్తం వెబ్సైటులను అప్లోడ్ చేసిన తరువాత మాత్రమే అంతర్జాతీయ సర్వోత్తమే చూచుటకు వీలగాను బిడ్డర్ బ్యాంకింగ్, మెయిల్ కాస్ట్, ప్రైవేట్ కాస్ట్ పోస్టల్ కాస్ట్, బ్యాంకింగ్ సెక్టు మీదికాక లేకపోయి, ఎడిటింగ్ పర్పోలు మంచి మొత్తములో చెల్లుబాటు అంగీకరించబడదు.

వివరము కాలవ్యవధి వెల మరియు ధరావత్తు కలిపిన మొత్తం వెబ్సైటులను అప్లోడ్ చేసిన తరువాత మాత్రమే అంతర్జాతీయ సర్వోత్తలో చూచుటకు వీలగాను బిడ్డర్ బ్యాంకింగ్, మెయిల్ కాస్ట్, ప్రైవేట్ కాస్ట్ పోస్టల్ కాస్ట్, బ్యాంకింగ్ సెక్టు మీదికాక లేకపోయి, ఎడిటింగ్ పర్పోలు మంచి మొత్తములో చెల్లుబాటు అంగీకరించబడదు.

వివరము :- 1.. టెండరు నెం:- 22 సివిల్మెయింటెనెన్సు-ఇటి- 2022-23 తేది : 13.02.2023 పని వివరము :- సివిల్కాలనీలో లాలాగూడ కాప్రలోని పర్వీన్నగర్ వద్ద కోడ్లను ఇంటర్లాకింగ్ పిచింగులతో చేయుట. అంచనా విలువ (రూ.):- 1,12,55,773.63 (ఒక కోటి పన్నెండు లక్షల యాభై అయిదు వేయింనలంద 63 మరియు యాభైయాభై రూపాయి మరియు పైసలు మాత్రమే) ధరావత్తు (రూ.):- 2,06,300 (రెండు లక్షల ఆరువేల మూడు వందల రూపాయలు మాత్రమే) పూర్తి చేయుట కాలము:-24 నెలలు. మూసివేయుట తేదీ:- 16.03.2023 గం. 11.00 లకు

1. వెబ్సైట్ చిరునామా :- www.ireps.gov.in

2. ఈ టెండరుకు సంబంధించి పూర్తి వివరములు తెలుసుకోవటానికి రోజేటి బ్యాంకు ప్రతినిధులు :- జీఎమ్ ఆఫ్ చీఫ్ బర్సార్స్ మేనేజర్, కాప్రలోని పర్వీన్నగర్, లాలాగూడ, సికింద్రాబాద్- 500017

తదుపరి టెండరు వివరములు/ వివరములు (టెండరు కాలవ్యవధి, టెండరు గడువు) మరియు టెండరు కాలవ్యవధి కోసరిలోని చేయుటకుకు కొరకు, సవరణల కొరకు మా వెబ్సైట్లో https://www.ireps.gov.in/. చదివండి.

సీపీ: జనర్మేజాలు మేనేజర్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్

PUBLISITY

టెండర్ నోటీసు నెం. 22/2023

టెండర్ నెం. ఇటి-టిఎన్-19-22-23 తేది. 15.02.2023

వివరములకు మేనేజర్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టుకు గరిగిన మళ్లింపు కొత్త మళ్లింపులో మెయిన్ లైన్స్ కన్నమేనుల్ చేయుట. పూర్తి చేయుట కాలము:- 12 నెలలు., అంచనా విలువ (రూ.):- 1,21,71,628.00 ఇటి భద్రత (ధరావత్తు) (రూ.): 2,10,900.00

వివరము. 1- టెండరు డాక్యుమెంట్ వెల (రూ.) : లేదు

మూసివేయు తేదీ : 16.03.2023 గం. 15.00 లకు

ఎడిటింగ్, రికార్డులతో ఎలక్ట్రానిక్ ఇంటర్నెట్/టెలిగ్రామ్/ మెయిలుద్వారా

PUBLISITY

టెండర్ నోటీసు నెం. 22/2023

టెండర్ నెం. ఇటి-టిఎన్-19-22-23 తేది. 15.02.2023

భారత రాష్ట్రపతి తరపున దారుచ సంతకం చేసిన వారు దగుల తెలియక పని కొరకు ఆయా మరియు ఎదురుగా మూసివుంటే తేదీలలో గం. 15.00 లకు ఈ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

1. టి/ఇ.29/I/జెఎంసీ/29/ 22-23 పని పేరు: టిఐఎమ్మార్ డిజిటల్ యందు స్పెర్ క్యాప్రర్-66 యూనిట్లు టైప్-I/II-60 యూనిట్లు, టైప్-III-02 & టైప్-IV-04 యూనిట్లు) గడువు మరియు టీ-వైండింగ్ చేయుట. పూర్తి చేయుట కాలమేమి:-06 నెలలు. టెండరు విలువ:- 4975553 రూపాయిలు/ ఇటి భద్రత (రూ.):- 9950/- టెండరు డాక్యుమెంట్ వెల :- లేదు మూసివేయుట తేది:- 10.03.2023

2. టి/ఇ.29/I/జెఎంసీ/30/ 22-23 పని పేరు: టిఐఎమ్మార్ డిజిటల్ యందు ఏసిఎన్ కోయిల్ (ఎసిఎంఎం), జెజిసిఎం, జెడిసిటి & ఇతర లోకేషన్లలో మరో స్పీడ్లను స్పెర్ నూటులుతో పనిచేయుటకు పని అప్పజ్జేస్తున్నాము. పూర్తి చేయుట కాలమేమి:-12 నెలలు

1. టెక్నికల్ నిర్దేశములకు సంబంధించి మరియు మూసివేసే తేదీలకు మరియు రోజు మరియు సమయం కొరకు పూర్తి వివరాలు చేయబడినవి తెలుసుకోవుట కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించవలసినదిగా సూచించడమైనది

డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ (ఎలక్ట్రికల్), సికందరాబాద్

A0238

PUBLISITY

టెండర్ పూర్తులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు వెబ్సైట్లోనే కొరకు వెబ్సైట్లో "http://www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ఇ-టెండరు ప్రకటన నెం. CPMGSWATENGG 2023002, తేది. 13.02.2023

పని పేర్లు: ఖమ్మ కొత్త రైల్వే, వాల్తేరు డివిజన్ పరిధిలో విజయనగరం, చిట్టినపల్లి, శ్రీకాకుళం రోడ్, నౌపాడా మరియు గుంటూర్ స్టేషన్లు ఉమ్మడి భారత్ స్టేషన్ పథకం క్రింద అభివృద్ధి పరచుట కొరకు సివిల్ పనుల అభివృద్ధి పనులు, మాస్టర్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ పనులు, లాండ్ డెవెలెప్మెంట్, ఇంజినీరింగ్ & మేరకాణ్యత ప్రాతిపక్ష పరిశీలన (DPR) రూపొందించుట, పథకానికి సంబంధించిన ఎస్టిమేట్స్ మరియు టెండరు మెటీరియల్స్ కొరకు స్పెసిఫికేషన్లు మరియు టెక్నికల్ కన్సల్టెన్సీ పని పూర్తి చేయుట.

సుమారుగా పని విలువ: ₹ 86.89 లక్షలు, బయానా: ₹ 1,73,800/-, టెండరు కాలవ్యవధి ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయుట కాలం: 12 (పన్నెండు) నెలలు

టెండరు మరియు పని మరియు సమర్పించుట: 17.03.2023కు 1500 గంటలకు

టెండరు సంబంధించి మార్పులతో అర్హత ఇ-టెండర్లకు సంబంధించి వివరాలు/ కొరకు/ ఫిర్యాదు/ సలహా/ సూచనలు తమ సమస్త వివరాలతో వెబ్సైట్ ద్వారా, కొత్తగా అందుబాటులో ఉంచినట్లయితే అంగీకరించబడుతుంది. అర్హత లేని మార్పులతో అర్హత పొందుటకు కాబడినా పరిగణించబడలేదు మరియు ఎలాంటి వివరణలతో తిరస్కరించబడతాయి. ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి వివరాలను ఇ-టెండరు కాలవ్యవధిలోపే వెబ్సైట్ http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభ్యమైనవి.

మీరిచ్చిన ఇ-టెండరు వివరాలు సవరణలు మరియు సమాచారం కొరకు ఇ-టెండర్లకు సంబంధించి ఎప్పుడు/ కొరకు/ ఫిర్యాదు/ సలహా/ సూచనలు మరియు వివరాలు తెలుసుకోవటానికి మరియు తెలియజేయడానికి మీ వెబ్సైట్ "www.ireps.gov.in" ను సందర్శించండి.

సీపీఆర్ఓ/సౌత్ కోస్ట్ రైల్వే, వాల్తేరు

PR-170/CF/22-23

తూరంగిలో అనధికారిక లే అవుట్లకు అగ్ర తాంబూలం

శంకుస్థాపన చేసి నెలలు కావస్తున్నా మొదలుకాని ప్రభుత్వ గృహాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామ పంచాయతీలో అభివృద్ధి పక్కదోవ పడుతుందంటూ గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . గ్రామంలో ఎప్పటి నుండో నివసిస్తున్న ఎస్సీ బీసీ వర్గాలకు చెందిన ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేయకుండా నాన్ లేఔట్లు వేసుకుంటున్న వారికి ముడుపులు తీసుకొని అధికారులు అభివృద్ధి పనులు చేపడుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు . ఆయా ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వేసిన శంకుస్థాపన శిలాఫలకాలు ఆకాశం వంక చూస్తున్నాయి. వివరాలలోకి వెళితే ఎస్సీ పేట రవింద్ర నగర ప్రాంతాల్లో గత సంవత్సరం ఏప్రిల్ నెలలో మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు రహదారి నిర్మాణానికి పంచాయతీ నిధులు సుమారు 11 లక్షలతో శంకుస్థాపన చేసినప్పటికీ కూడా ఈ రహదారి నిర్మాణానికి క్రికెరం చుటకపోవడం ప్రత్యక్ష సాక్ష్యం. రోడ్డు పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలు సాగించే స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ఇలా పాడైన రోడ్లు చాలా ఉన్నప్పటికీ వాటిని వదిలేసి గ్రామంలో అనధికారిక లేఔట్లకు సుమారు కోటి రూపాయల వరకు నిధులు వెచ్చించటం పట్ల గ్రామంలో చర్చనీయాంసమైంది. అధికార పార్టీ నేతలకు గ్రామంలో ఉన్న ప్రజల పట్ల ఎంత శ్రద్ధ ఉందో దీనిబట్టి అర్థమవుతుంది. అంతేకాకుండా పారదర్శకంగా నిర్వహించాల్సిన గ్రామపంచాయితీ కార్యదర్శి తో పాటు, ప్రత్యేక అధికారి రియల్ ఎస్టేట్ వ్యాపారుల పై ఉన్న శ్రద్ధ అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలపై ఎందుకు చూపించడం లేదో అర్థం కావడం లేదు. ఇప్పట్టికైనా పాడైన రహదారుల నిర్మాణంపై స్పందించి రహదారులు నిర్మాణం చేయాలని మాజీ ఎంపిటిసి ఏతాని వెంకట రాము డిమాండ్ చేశారు.



చలివేంద్రికి... సామరస్య పరిష్కారం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పీరభట్టం మండలం చలివేంద్ర రైతుల సమస్య సామరస్య పూర్వకంగా పరిష్కారం జరిగింది. చలివేంద్రి రైతులు శుక్ర వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంకు విచ్చేసి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ లను కలుసుకున్నారు. చలివేంద్రిలో గురువారం జరిగిన సంఘటనపై రైతులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కారు ఆపడం పెద్ద పొరపాటు అన్నారు. పది, పదకొండు మంది కొంత ఆవేశ పడ్డారని, ఇది మా గ్రామ సాంప్రదాయం, సంస్కృతి కాదని వారు తెలిపారు. కొంత ఆవేశంతో తెలియక పొరపాటు చేసామని మన్నించాలని కోరారు. జిల్లా కలెక్టర్ గ్రామానికి వచ్చినపుడు అనుకోని విధంగా సంఘటన జరిగిందని, పెద్ద మనసు చేసుకుని క్షమించాలని కోరారు. పొరపాటు జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటన జరగదని వారు చెప్పారు. మంచి మనస్సు మీకు ఉందని మనస్సులో ఏమి పెట్టుకోవద్దని వారు కోరారు. రైతులు నిరక్షరాస్యులు, అతిగే విధానం రైతులకు తెలియక పొరపాటు జరిగిందని, మరో ఉద్దేశ్యం లేదని రైతులు వివరించారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ధాన్యం నిల్వల పరిశీలనకు జిల్లా వ్యవసాయ అధికారి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ను శుక్ర వారం ఉదయమే పంపించి మొత్తం తీసుకురావాలని ఆదేశించామని తెలిపారు. ఈ మేరకు ఇద్దరు అధికారులు గ్రామానికి వచ్చారనివచ్చారని, ధాన్యం సేకరణ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గ్రామ సచివాలయంలో మాట్లాడుటకు రైతులను ఆహ్వానించామని, అయినా ఆ విధంగా ప్రవర్తించడం బాధ అనిపించిందని అన్నారు. ప్రతి కుటుంబంలో "నేను కుటుంబ సభ్యునిగా" భావిస్తున్నానని, మీరు ఆ విధంగా గుర్తుపెట్టుకోలేదని ఆయన అన్నారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని వచ్చామని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో పర్యటించానని, ప్రతి గ్రామంలో ఏదో ఒక సమస్య ఉందని వాటిని పరిష్కరించుటకు తమ శక్తి మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేయకుండా ఉంటే మాకు మాత్రం సంతోషమా ? అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ను కుటుంబ సభ్యునిగా భావించండి, ఎక్కువ సేవలు అందించుటకు సహకరించండి అని పిలుపునిచ్చారు. పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంకు జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్, జాయింట్ కలెక్టర్ ల కార్యాయాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని అన్నారు. సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

స్పందన కార్యక్రమంలో సమస్య తెలియజేసి ఉండే పరిష్కారం అయ్యేది అన్నారు. రోడ్డ మీదకు వచ్చి అందోళన చేయడం మన సాంప్రదాయం కాదని హితవు పలికారు. రోడ్లపై ధర్నాలు, జిల్లా కలెక్టర్ వంటి వారిని నిలపడం పద్ధతి కాదు కదా అని ఆయన పేర్కొన్నారు. ఆవేదన ఉంటుందని దానిని చెప్పే తీరు ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్డ్ పాల్, చలి వేంద్రి రైతులు ఏ. కృష్ణం నాయుడు, ఎల్.రాము, జి.ఎస్.రామకృష్ణ, బి. రమణ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టి మండల అధ్యక్షుడు కే పూర్ణచంద్రరావు అన్నారు. మండలంలోని కొమ్మంగి, ఎర్ర బొమ్మల, లంబసింగి పంచాయతీల పరిధిలో శుక్రవారం నిర్వహించనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, నియోజకవర్గ పరిశీలకుడు రాజమండ్రి నారాయణ హాజరుకానున్నారని, పార్టి శ్రేణులు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టి నాయకులు అల్లూరి లక్ష్మణ్, గణపతి, కాసిం పలి, సత్యనారాయణ, బుజ్జిబాబు, పార్టి అభిమానులు పాల్గొన్నారు.

బోల్తా పడిన బొలేరో

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో గల టీ. అర్జపురం గ్రామం సమీపంలో ఈరోజు బొలెరో వాహనం బోల్తా పడింది. రావికమతం నుండి కొత్తకోట వైపు వస్తున్న బోలేరా వాహనం మధ్యాహ్నం సమయం లో వాహనం బోల్తా పడింది స్థానికులు తెలియజేసారు. ఈ ప్రమాదం లో వాహనం ముందు భాగం దెబ్బతినగ వాహన ఒక పక్క భాగం బురదలో కూరుకు పోవడం జరిగింది. ఆ కారణం వల్ల వాహనం నంబర్ బోర్డు కనిపించ లేదు.వాహన డ్రైవర్ కీ స్వల్ప గాయలయ్యయని స్థానికులు సమాచారం . మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కాకినాడలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి ఒకవైపు ఉంటే, మరోవైపు ఉద్యోగులు వారి కుటుంబ అవసరాల కోసం దాచుకున్న డబ్బులు కూడా చెల్లించకుండా, కనీసం మాకు సమాచారం కూడా ఇవ్వకుండా ప్రభుత్వం ఉద్యోగుల పట్ల ఇంత నిర్లక్ష్యం వహించడం గతంలో మేము ఎన్నడూ చూడలేదు.

మా కుటుంబ అవసరాల కోసం మా డబ్బులు మాకు చెల్లించండి మహాప్రభో అని వేడుకుంటున్నా సరే మా మొరను ఆలకిస్తున్నారు గాని పరిష్కరించే నాధుడే కనిపించడంలేదు.

మేము దాచుకున్న డబ్బులు కూడా మా అవసరాలకు మాకు ఇవ్వని కారణంగా మా ఆడపిల్లలు పెళ్లిళ్లు కూడా వాయిదాలు వేసుకోవల్సినపరిస్థితులు వచ్చింది. అలాగే కుటుంబసభ్యులు అనారోగ్యానికి గురైనా సందర్భాలలో కూడా మెరుగైన చికిత్సచేయించుకోలేని దుర్భరమైన పరిస్థితులలో ఉద్యోగులు పరిస్థి ఉంది. సకాలంలో పిల్లల చదువుల ఫీజులు కట్టలేక స్కూలు/కాలేజ్ యాజమాన్యాలు మా పిల్లలను బయటకు పంపే పరిస్థితి..

బ్యాంక్ లలో సకాలంలో చాయిదాలు కట్టలేకపాతుంటే, వడ్డీల మీద వడ్డీలు మా నుండి వసూలు చేసే పరిస్థితి...

ఇన్ని బాధలు పడే.. పడే చెప్పున్నా, ప్రభుత్వంలో ఏ ఒక్కరూ పట్టించుకునే పరిస్థితి లేదు.ఇలాంటి.. తప్పనిసరి పరిస్థితులలో ఉద్యమానికి సిద్ధపడాల్సి వస్తుందని ఏపి జెఎసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు శుక్రవారం రెవెన్యూ భవన్ లో జరిగిన సాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తప్పని సరిపరిస్థితులలో ఉద్యోగులుగా చేపట్టబోవు మా న్యాయమైన ఉద్యమానికి,ప్రజలు,ప్రజా సంఘాలు మద్దతు కావాలని వారు విజ్ఞప్తిచేసారు.

ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులలో ఉన్న తీవ్రమైన అసంతృప్తి, ఒత్తిడికారణంగానే ఉద్యమానికి సిద్ధపడాలని ఈనెల 5 న కర్నూలులో జరిగిన ఏపి జెఎసి అమరావతి 3 వ రాష్ట్రమహాసభలో నిర్ణయించడం జరిగింది. అందులో బాగంగానే ఈనెల 13 న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి 50 పేజీలతో ఉద్యోగుల ప్రధానమైన సమస్యలతో మెమొరాండం ఇవ్వడం కూడా జరిగింది. ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంలో కూడా ఇంకా ప్రభుత్వం జాప్యం చేస్తే మాత్రం ఈనెల 26 న విజయవాడ రెవెన్యూభవన్ లో నిర్వహిస్తున్న ఏపిజెఎసి అమరావతి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి, కలిసొచ్చే ఇతర సంఘాలు/జేఏసీ లను కలుపుకుని, భవిష్యత్ ఆందోళనా కార్యక్రమాల షెడ్యూల్ ను ప్రకటిస్తామని వారు తెలిపారు.

ఆర్థికపరమైన ప్రధాన అంశాలు:

11 వ పిఆర్సీ లో పొందుపరచిన క్యాడర్ వారి స్కేల్స్ ని సంబంధిత శాఖాధికారులకు నేటికీ పంపనందున, 2018 తర్వాత ఉద్యోగంలో చేరే ఉద్యోగులకు వారి కొత్త పే స్కేల్ ఎంతో తెలియని పరిస్థితి ఉంది.కేవలం ప్రస్తుత 2015-PRC స్కేలును 2022-prc స్కేలుతో పోల్చుకుని జీతాలు ఇవ్వాల్సిన్నాము.

11వ PRC లో, చాలా శాఖలలో ఉద్యోగులకు స్పెషల్ పే లు, అలవెన్సులు పై కమిటీ నియమిస్తున్నాము అని చెప్పినప్పటికీ, నేటికీ ఎలాంటి ఉత్తర్వులు లేవు తద్వారా చాలా శాఖలలో కొన్ని cadre ఉద్యోగులకు ఆర్థిక నష్టం జరుగుతుంది.

11వ పీఆర్సీ (అమలు తేదీ 1.4.2020 నుండి 31.12.2021 మధ్య కాలానికి) అరియర్స్ ఎప్పుడూ చెల్లిస్తారో తెలియదు.

పెండింగు డిఏ లు పై ప్రభుత్వం స్వయంగా ఇచ్చిన GOలు (1.7.2018, 1.1.2019 & 1.7.2019 కాలాలకు) నేటికీ అమలుకు నోచుకోలేనందున ఉద్యోగులకు పెన్షనర్ల కు తీవ్ర నష్టం.

కొత్త DAలు (అంటే ధరలకు అనుగుణంగా పెంచే భత్యం) 2022 జనవరి నుండి ఇప్పటి వరకూ ఊసే లేదు.ఎప్పుడు ఇస్తారోకూడా తెలియదు.

గత సంవత్సరం క్రితం పదవీ విరమణ లేదా మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవరికి ఎలాంటి ఆర్థికపరమైన బెనిఫిట్స్ నేటికీ అందలేదు.

ఎర్నెడ్ లీవులు, సరెండర్ లేవులు, గ్రూప్ ఇన్సూరెన్స్ లోనులు/ఎత్ ర్రాలు, లీవ్ సాలరీలు, సప్లిమెంట్ బిల్లులు, టూర్ టి ఏ బిల్లులు గత రెండు సంవత్సరాలుగా రావడం లేదు.

ఈ ఆర్థిక, ఆర్థికేతర సమస్యలైన అనేక పర్యాయాలు ప్రభుత్వం నియమించిన గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (GoM) దృష్టికి అనేక పర్యాయాలు తీసుకుని వెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేదు. స్వయంగా GoM లోని గౌ. మంత్రివర్యులు మా ఆర్థిక పరమైన అంశాలు అన్ని సంక్రాంతి లోపు పరిష్కరిస్తామని ఉద్యోగసంఘాలు మాట ఇచ్చి కూడా ఎందుకు మాట తప్పుతున్నారో తెలపాలి.

సాక్షాత్తు సిఎం గత ఏడాది ఏప్రిల్ , జూన్ నాటికి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు, ఆ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు జెఏసి నాయకులు సమక్షంలో మీడియా సాక్షిగా చెప్పారు అయినా దానిసంతోతి మర్చి పోయారు..ఇంటి పరిష్కరులలో ఇంకా మమ్మలేకనే ఉద్యామనికి సిద్ధపడాల్సి వస్తుంది.ఇక నెలవారీ జీతాలు/పెన్షన్లు చెల్లింపులు ఎప్పుడు పడతాయాఅని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడింది.

ప్రభుత్వమే సీపీ ఎస్ రద్దు చేసి, పాత పింఛను విధానం తెస్తామని స్వయంగా ప్రభుత్వమే ప్రకటించి, ఇటీవల రాజస్థాన్, ఛత్తీస్గఢ్ లాంటి రాష్ట్రాలకు కూడా సీపీఎస్ఉద్యోగ సంఘాల నాయకులను వెంటబెట్టుకుని తీసుకుని వెళ్లి, మరలా ఇప్పుడు ఇంకొక కొత్త విధానం అమలు చేయాలని చూడడం ఎంతవరకు న్యాయమో ప్రజలే ఆలో

పంచాయితీల దుస్థితిపై పీలా విమర్శ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్రం గ్రామాల అభివృద్ధి కోసం మంజూరు చేసిన పంచాయితీ నిధులను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ధారి మళ్ళిస్తే గ్రామాలు అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని మాజీ శాసనసభ్యులు ,నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు ప్రశ్నించారు.వైకాపా పాలనలో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఆరోపించారు.గ్రామీణ ప్రజలపై కక్షతోనే జగన్ రెడ్డి పంచాయితీ నిధులను కాజేస్తున్నాదాని అన్నారు శుక్రవారం కశింకోట మండలం, పరవాడపాలెం గ్రామంలో టీడీపి జిల్లా రైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి అద్యక్షతన జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాయల మురళితో కలిసి పాల్గొన్నారు.అంతకుముందు గ్రామంలోని టీడీపీ శ్రేణులతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయం అని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే గ్రామాల అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేస్తామని అన్నారు.వైకాపా ప్రభుత్వంలో ఒక్క కిలోమీటరు ఐనా సిమెంట్ రోడ్డు వేశారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో కశింకోట మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచు గొంతిన గంగాదర్, కలగా సోమేశ్వర రావు, నైనంశెట్టి రమణా రావు, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, సిద్దిరెడ్డి సూర్యనారాయణ,పార్టీ అధ్యక్షుడు సేనాపతి కృష్ణా, ఎంపీటీసీ బుద్దిరెడ్డి అప్పడు, ఉల్లింగల రమేష్, జెర్రిపాటుల నూకి నాయుడు,కరణం గోవింద, మడక రమణ, మడక నాగేశ్వర రావు, దొప్పా రామోజీ , పరవాడ చిన రమణ, సేనాపతి శ్రీను, కొనేటి నాగ సత్యం, ప్రధాన కార్యదర్శి పరవాడ బాల కృష్ణా, గొంతిన శివాజీ, ఎదిని నాయుడు, ఎలమంచిలి వీరు నాయుడు, మడకా రవి, పదాల గణేశ్, పరవాడపాలెం గ్రామ టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మైనింగ్ అధికారులు ముందు గిరిజన రైతులు ఆందోళన

రావికమతం, (విశాఖ సమాచారమ్): మా భూములకు నష్టం కలిగించే నలరాయి క్వారీ కి లీజు ఇవ్వద్దని అనకాపల్లి మైనింగ్ అధికారిని సిహెచ్ జ్యోతి వద్ద పెరుగుట్టుపాలెం గిరిజనులు స్పష్టం చేశారు మురుపాక సర్వే నెంబరు 258లో 22 ఎకరాల్లో నల్లరాయి క్వారీకి అనుమతులు ఇవ్వడాన్ని గిరిజనులు అభ్యంతరం చెబుతున్నారు ఈనెల 10 న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలోనూ క్వారీ లీజును వ్యతిరేకించారు స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా బుధవారం అనకాపల్లి మైనింగ్ ఆర్ ఐ సి హెచ్ జ్యోతి ప్రతిపాదిత క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు సర్వే నెంబరు 258 ని అనుకుని ఉన్న డిఫారం పట్టా భూముల్లో ఎన్నో ఏళ్లుగా జిడి తోటలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నామని నల్లరాయి కార్వి వస్తే దాని వలన జిడి తోటలో ఫల సాయం దెబ్బ తినే ప్రమాదం ఉందని తమకు నష్టం చేకూర్చే విధంగా నల్లరాయి కార్వేకి లీజులు ఇవ్వరాదని మైనింగ్ అధికారిని ఎదుట గిరిజన రైతులు మూలపర్తి మహాలక్ష్మి అప్పారావు మురుపాక గ్రామస్తులు గొర్రె సత్తిబాబు సామిరెడ్డి శ్రీను భాస్కర రావు స్పష్టం చేశారు ఇక్కడి వాస్తవ పరిస్థితిని జిల్లా కలెక్టర్ నివేదిస్తామని మైనింగ్ ఆర్ ఐ జ్యోతి తెలిపారు.జిల్లా జాయింట్ కలెక్టర్ క్వారీ ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడ పరిస్థితుల్ని పరిశీలించి క్వారీ లీజును రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యుడు గోవిందరావు తదితరులు డిమాండ్ చేశారు

79 వ వార్డును పర్యవేక్షించిన కార్పొరేటర్ రౌతు

గాజువాక, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 79 వ వార్డుపరిధి లంకల పాలెం , అగనంపూడి పరిసర ప్రాంతాల్లో రోడ్లపై చెత్త పేరుకుపోయి ఉంటుందని పరిసర ప్రాంత స్థానిక ప్రజల వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ఫిర్యాదు చేయడంతో ఆయన స్పందించి గాజువాక జోనల్ కమిషనర్ దృష్టిలో పెట్టి సంబంధిత అధికారులతో శుక్రవారం శుభ్రపరిచారు. ఈ సందర్భంగా 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ 79 వ వార్డు పరిశుద్ధాంతాలు స్థానిక ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక జోనల్ కార్యాలయ సిబ్బందికి దృష్టిలో పెట్టి శుభ్రపరచల చర్యలు చేపట్టినట్లు చెప్పారు అలాగే వార్డులో కాలువలు , సి.సి. రోడ్లు డ్రైనేజీలు పరిశీలించినట్లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ పరిధి సానిటరీ సిబ్బంది టి.శ్రీను మరియు వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు పరిశోధనలపై దృష్టిసారించి సైన్స్, సాంకేతికరంగాలలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక డా. డి.వి.ఎం.ఎం. పాఠశాల నందు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టరు ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టరు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో సైన్స్, సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని, జిజ్ఞాసను పెంచుతాయని తెలిపారు. తాను కూడా హైస్కూలు చదువుకొనేటప్పుడు జిల్లాస్థాయిలో మొదటి స్థానం, జోధ్ పూర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రదర్శనలో పాల్గొని 4వ స్థానం పొందినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో వస్తువుల ఉత్పత్తి చేయుట గూర్చి పరిశోధనలు చేయాలని విద్యార్థులకు సూచించారు. పర్యావరణహిత వస్తువులు తయారుచేసేటప్పుడు ప్రస్తుతం అందుబాటులో గల వస్తువుల కంటే తక్కువ ధరకు అందించినపుడే ప్రాజెక్టు విజయవంతమవుతుందని తెలిపారు. ప్రాజెక్టు తయారు చేసేటప్పుడు వాటిలో వాడే వస్తువులగూర్చి పూర్తి విషయ సేకరణ చేయాలన్నారు. ఇటువంటి ప్రదర్శనలలో పాల్గొని ప్రాజెక్టును వివరించుట ద్వారా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయన్నారు. నేటిరోజులలో ఉద్యోగ రంగంలో రాణించుటకు చదువుతో పాటు వివిధరంగాలలో నైపుణ్యాలు కూడా కలిగి ఉండాలన్నారు. నేడు విద్యారంగంలో అనేక మార్పులు వచ్చాయని, సాంకేతిక అందుబాటులోనికి వచ్చిందని, యాప్ ద్వారా నూతన విద్యాబోధన అందజేయుటకు ఎనిమిదవ తరగతి నుండే టాబ్ లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పైంటిస్టులుగా ఎదగాలని, జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను వారు రూపొందించిన ప్రాజెక్టులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అయిదు అంశాలపై వైజ్ఞానిక ప్రదర్శన పెట్టగా జిల్లాలో గల 15 మండలాల నుండి పర్యావరణహిత వస్తువులు తయారీపై 14 ప్రాజెక్టులు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత అంశాలపై 14 ప్రాజెక్టులు, సాంకేతిక మరియు యాప్ లు అంశంపై 12 ప్రాజెక్టులు, పర్యావరణ మార్పులపై 14 ప్రాజెక్టులు, మోడలింగు మాథమెటిక్స్ పై 14 ప్రాజెక్టులు విద్యార్థులు తయారుచేసారు. ఈ కార్యక్రమలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.డి.వి.రమణ, ఉప జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మజిరావు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఇ క్రాప్ నమోదు పక్కగా చేయాల్సిందే



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రైతు పండించే పంటలకు ఇ - క్రాప్ నమోదు పక్కగా చేయాల్సిందేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండలంలోని జమదల గ్రామ రెవెన్యూ పరిధిలోని రైతు పండించే పంటకు సూపర్వైజరీ చెక్ ను శుక్రవారం నిర్వహించారు. రైతు పండించిన జొన్న పంట వద్దకు వెళ్లి సర్వే నంబర్ లోని ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నది, ఇ క్రాప్ నమోదు జరిగిందా లేదా, రైతు వివరాలను ఆన్ లైన్ లో పరిశీలించి రికార్డ్ లోని వివరాలతో సరిచూసారు. రైతు దానరి ఆదినారాయణ ను పంట సాగు వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో రైతులు చిరుధాన్యాల పంటలు సాగుచేస్తున్నారా, కిట్ట పంపిణీ విషయాలపై మండల వ్యవసాయధికారి అర్.రేఖ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు రైతులకు పర్తిరాలెందుకు శత శాతం ఇ క్రాప్ నమోదు జరగాలన్నారు. ఏ ఒక్క రైతూ నష్టపోకుండా వ్యవసాయ అధికారులు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు.

రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

మండలంలోని గదబవలస గ్రామ రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎంత మేరకు పాటాషియం, సల్ఫర్, యూరియా పంపిణీ చేసింది పరిశీలించారు. పాడి రైతులకు పంపిణీ చేసే టి ఎమ్ ఆర్ నిల్వలను పరిశీలించారు. రైతు పండించిన పంటలకు మెళుకువలు పై అవగాహన కల్పించి ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఎన్.శివన్నారయణ, ఎమ్ పి డి ఓ షేక్ మహమ్మద్ ఆకీబ్ జావేద్, గ్రామ వ్యవసాయ సహాయకులు జి.గిరిజ, గ్రామ కార్యదర్శులు, వి ఆర్ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ కిడ్డీస్ ప్లే స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలోని పదో వార్డ్ పరిధి ఆదర్శనగర్ లోని లిటిల్ కిడ్డీస్ ప్లే స్కూల్ లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నర్సరీ, ఎల్ కే జి, యు కే జి చిన్నారులకు మేయర్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చిన్నారును బావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదెనని, వారిని ఉత్తమ విద్యార్థులుగా మంచి ప్రవర్తనతో విద్య బోధనలు నేర్పించాలని అందుకు ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వారి కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు తోపాటు స్కూల్ అభివృద్ధి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గొలగాని శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శకుంతల, డైరెక్టర్లు కిషోర్ బాబు, రామకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

వివేకానంద విద్యాసంస్థల్లో ఘనంగా 15 వ వార్షికోత్సవ వేడుకలు



జగ్గంపేట పట్టణంలో వివేకానంద విద్యా సంస్థల 15 వ వార్షికోత్సవ వేడుక విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతోను, క్లాసికల్ మరియు వెస్ట్రన్ ప్రదర్శనలతోను, పలు నాటికలతోను,దేశభక్తిని పెంపొందించే ప్రదర్శనలతోను, సృజనాత్మకత ఉట్టిపడేలా ప్రదర్శించి వీక్షకులను అలరించారు. కళాశాల 15 వ వార్షికోత్సవ వేడుక ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండంట్ ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఈ. చంద్రనాయుడు, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి పాల్గొన్నారు. తల్లిదండ్రులు చేతుల మీదుగా విద్యాలయంలో ఉన్న పలు విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు, పలు క్రీడలలో ప్రతిభ కనపరిచిన వారికి ముఖ్యఅతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆదరణతో వివేకానంద విద్యాసంస్థ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలియజేసారు. విలువలతో కూడిన విద్య అందించడం, విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాధించడం సంస్థ లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రులు అదే ప్రోత్సాహం అందించాలన్నారు. ముఖ్యఅతిథి డా. ఈ చంద్రనాయుడు మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి ఒమ్మి రఘురామ్ అని, మా డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీకి చైర్మన్ గా ఉన్న రఘురామ్ గారు కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. మేము ఒకటి, రెండు డిగ్రీలు పూర్తి చేసి ఉద్యాగులు చేస్తుంటే, రఘురామ్ చదువులో 22 డిగ్రీలు పూర్తిచేసి, మరో రెండు డిగ్రీలు చదవడం చాలా గొప్ప విషయం అని, ఇలా చదవడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చదువు పట్ల ఇంత జిజ్ఞాస ఉన్న రఘురామ్ వివేకానంద స్కూల్లో మీ పిల్లలు చదవడం మీ పిల్లల అదృష్టం అని అన్నారు. పిల్లలు చదువుతో పాటు ఉన్నత విలువలు పెంపొందించు కోవాలని, ఆ విలువలు వివేకానంద విద్యాసంస్థ ద్వారా సాధ్యం అన్నారు. రఘురామ్ గారు ఎప్పుడు సమాజం బాగుండాలని తపన పడే వ్యక్తి అని ఖచ్చితంగా ఈ విద్యాసంస్థ సమాజానికి భావి భారత పౌరులను అందిస్తుంది అన్నారు. ఈ వేడుకలలో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు రఘురామ్ తండ్రి స్వర్గీయ ఒమ్మి నూకరాజు గారి పేరున వారి జ్ఞాపకార్థం ప్రోత్సహక నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు,పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన మరిడిమాంబ జాతర

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో విజయ రామరాజు పేటలో శ్రీ మరిడిమంబ అమ్మవారి జాతర మహోత్సవం గురువారం రాత్రి ఘనంగా ముగిసింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాలను రాత్రిపురవీధుల్లో ఊరేగించి అమ్మవారి ఆలయానికి చేర్చారు. జాతర సందర్భంగా యువజన సంఘాలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరక్కుండా పట్టణ సీఐ దాడి మోహన్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ అల్ల శివరామ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పలక రాము, వైస్ చైర్మన్ బొబ్బిలి అప్పారావు, కోశాధికారి పిట్ట బుడ్డేశ్వర రావు, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరుచూరి ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ నమోదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు లో భాగంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు అనకాపల్లి పట్టణం మెయిన్ రోడ్ లో ఎన్టీఆర్ స్టేడియం జంక్షన్ నుండి రాతి మేడ వరకు అక్కడి నుండి సత్య థియేటర్ వరకు ఉన్న ప్రతి షాపు కి వెళ్లి స్వయంగా సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రమాద బీమా గురించి ఇప్పటివరకు అనకాపల్లి నియోజకవర్గం లో పంపిణీ చేసిన బీమా చెక్కులు గురించి వ్యాపారస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ జనసైనికులు, సభ్యత్వ్వం వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర మానవ హక్కుల సమితి క్యాలెండర్ విడుదల

అరిలోవ, (విశాఖ సమాచారమ్): అరిలోవ హెల్త్ సిటీలో ఉన్న లార్విన్ హోటల్ లో శుక్రవారం ప్రపంచ మానవ హక్కుల సమితి ఉత్తరాంధ్ర సర్వే సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డబ్ల్యూ హెచ్. ఆర్ సి 2023 యాక్టివిటీ క్యాలండర్ ను నేషనల్ చైర్మన్ డాక్టర్. బాలరాజు, నేషనల్ సెక్రెటరీ మధుబాబు, ఏపీ అడ్వైజర్ కమిటీ చైర్మన్ ఆచార్యులు, ఏపీ చీఫ్ అడ్వైజర్ కార్తీక్ రామ్, రీజనల్ చైర్మన్ జానకి రామయ్య ఇతర సభ్యులు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ సంస్థ ఆశయాలు చేయుచున్న కార్యక్రమాల గురించి వివరించారు. నేషనల్ సెక్రెటరీ మధుబాబు మాట్లాడుతూ సంస్థ లక్ష్యాలు సంస్థ చేయనున్న ప్రస్తుత కార్యక్రమాలు గురించి వివరించారు. డబ్ల్యూ హెచ్ ఆర్ సి సంస్థ అనే పేరుతో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యల చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర సభ్యులు పాల్గొన్నారు.

"ప్రణాళిక విభాగపు స్పందన" లో 10 ఫిర్యాదులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిద జోన్ల లో ఉన్న "పట్టణ ప్రణాళిక విభాగపు స్పందన" లో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారి బి సురేష్ కుమార్ ఫిర్యాదులను జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" కార్యక్రమంలో మూడవ జోన్-3, నాలుగవ జోన్-2, ఐదువ జోన్-4, ఎనిమిదవ జోన్- 1, మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 లేదా ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్ర నాథ్ రెడ్డి, కె పద్మజ, ఎసిపి లు, టిపిఓ, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

ఆదిబిక్షువు ఆయుధాల పరమార్థం

'శం' అంటే శాశ్వతానందం, 'ఇ' కారం పురుషుడు, 'వ' కారవ శక్తి అమృతం. వీటి కలయిక 'శివ' మనబడుతుంది. ఆ విధంగా ఏర్పడిన శివశబ్దానికి శుభం, మంగళప్రదం అనే అర్థాలున్నాయి.

అట్టి శివతత్త్వం మూర్తీభవించినవాడు 'శివుడు' అనగా శుభప్రదుడు,మంగళకరుడు అని అర్థం. అవ్యక్తుడైన పరమాత్మ బ్రహ్మాదిదేవతల కొరకుమీద సేవింపుకునేందుకు వీలుగా తన లింగస్వరూపాన్ని వారిని అనుగ్రహించాడు.

శివుడు జననమరణాలకు అతీతుడు. కాలాతీతుడు అనగా కాలమునకు వశం కానివాడు. అందుకే సదాశివుడు అంటాం. అంతయు శివుడే కాబట్టి అందరూ దేవతలు శివారాధకులే. విష్ణువు,బ్రహ్మ, ఇతరదేవతలు సదా శివలింగారాధన చేస్తుంటారు. పరమశివుడు అనగా అంతటా ఉండేవాడు. శివుడు ఎంతవరకు విస్తరించాడో కనుక్కోవడం విష్ణువు, బ్రహ్మలకు కూడా అసంభవమైనది.

ఆహార్యం - విశిష్టత - సర్వదా సదాశివుణ్ణి మనం ఆరూపరూపిగా అంటే లింగరూపంలో చూస్తాం, కానీ మనపెద్దలు శివుణ్ణి మానవరూపంలో చూసి సందర్భంలో అతని అహార్యానికి ఎంతో విలక్షణతను ఇచ్చారు. మన హిందూధర్మంలో ఒకదేవతకు ఎన్నైన ఒక రూపం ఇచ్చినప్పుడు, అది వారి ప్రత్యేకతను చాటుబడే కాకుండా ఆ దేవత సర్వమానవాళికి ఇవ్వవలసిన, ఇవ్వగలిగిన వరాలు లేదా చేయగలిగిన కార్యాలను ఒక చిన్న ఆమరికద్వారా చెప్పారు అలాగే పరమశివుని...

కమండలుధరో ధన్వీ బాణహస్తః కపాలవాన్ ।

ఆశీ శశీప్సు ఖ్ఖీ పట్టికి వాయుధీ మహేన్॥

మొదలైన ఆయుధాలు ధరించినవాడిగా యోగులు దర్శించారు. ఈ ఆయుధాలు దుష్టశక్తులకు, శిష్టరక్షణకై చిహ్నంగా ఈశ్వరుడు ధరించి ఉన్నాడు.

శివుని ఆకారం మనకు సదా ధ్యానమగ్నుడై,చంద్ర మరియు సర్వాభరణభూషితుడై, తలపై గంగమ్మతో, పరచి ఉన్న జటాజూటంతో, ఒంటినిండా విభూతి రానుకుని, నుదుటిన మూడవకన్నుతో, మెడలో పుర్రెలమాల (కొన్నిచోట్ల), చేతిలో త్రిశూలం, డమరుకం ధరించి, నీలికాంతులు వెదజల్లుతున్న దేహంతో, పులి లేదా ఏనుగుచర్మం ధరించి శివుడు దర్శనమిస్తాడు.

శూలం వజ్రం చ ఖడ్గం
పరశుమభయదం దక్షాభాగేవహస్తం..!!

అంటూ ఆయుధధారిగా మహర్షులు లయకారుణ్ణి వర్ణించారు. దుష్టశక్తులకు, శిష్టరక్షణకు, లోకసంక్షేమంకోసం ఆయుధధారి వన ఆ లోకనాథుని కొన్ని ఆయుధాలగురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

త్రిశూలం:- ఇది శివుని ఆయుధం. అజ్ఞానాన్ని అంతమొందిస్తుంది. శూలం అంటే సకలబాధలను తొలగించేది. శివుడు త్రిగుణాతీతుడు (సత్వ రజః తమోగుణాలకు అతీతుడు(. త్రికాలాలకు (భూత భవిష్యత్ వర్తమాన) అధిపతి. త్రిస్థితులకు (జాగ్రత్,స్వప్న సుషుప్తి) అధినేత. త్రితాపాలను (అధిదైవిక, ఆదిభౌతిక, ఆధ్యాత్మిక) పోగొట్టేది అని అర్థం. త్రిశూలానికి మూడుకొనలుండి అడుగున వాటిని కలుపుతూ శూలహస్తం ఉంటుంది. మూడుకొనలు సత్వ, రజః తమోగుణాలను సూచిస్తే ఆ శూలహస్తం వాటి ఏకత్వాన్ని సూచిస్తుంది. ఇక్కడ త్రిగుణాల ఏకత్వం అంటే వాటికి అతీతమైన తత్త్వం అని అర్థం. అంతే కాకుండా, ఇడ,పింగళి, సుషుమ్నానాడులు మూడు శిరస్సులోని జ్ఞానకేంద్రం దగ్గర కలుస్తాయి. దీన్నే త్రివేణీసంగమం అంటారు. ఆ మూడునాడులు మూడుకొనలని సూచిస్తే, జ్ఞానకేంద్రం శూలహస్తాన్ని వాటి ఏకత్వం త్రిగుణసంగమాన్ని సూచిస్తుంది.

డమరుకం:- ఆకాశం శబ్దగుణంతో కూడుకొని ఉంటుంది. ఆకాశంలో ధ్వనులప్రకంపనలు ప్రయాణం చేస్తుంటాయి. మనం పవిత్రమైనమంత్రాలను శ్రద్ధాసక్తులతో చదివేటప్పుడుకాని, వినేటప్పుడుకాని వాటినుండి మధురమైన డమరుక నాదం వినిపిస్తుంది. యోగులకు ఇది మహానాదంద్వారా కలిగిస్తుంది. దీన్ని సూచిస్తు శివుని త్రిశూలానికి డమరుకం కట్టబడి ఉంటుంది. ఈ సృష్టి వస్తూపోతూంటుంది అని మన్మూలాలు చెప్పటం ఈ దీని ఆకారం ఆంతర్యం... అంతేకాకుండా దీని ఆకారం అనంతానికి ప్రతీక. ఇది సృష్టి మొదటి శబ్దాన్ని (ప్రణవమును) పలికింది. కనుక ఇది శబ్దానికి ప్రతీక. ఈ సృష్టిలో సర్వం ఈ శబ్దానికి చెందినదే...

శివధనుస్సు:- ఇది హిందూపురాణాలప్రకారం పరమ శివుని దివ్యాయుధం. దీనితోనే శివుడు దక్షునియజ్ఞాన్ని సర్వనాశనం చేశాడు. దేవతలందరూ కలిసి శివుణ్ణి మెప్పించి ఈ ధనుస్సును సంపాదించారు. ఆ తరువాత దేవతలు మిథిలానగరానికి రాజైన దేవరాతుడికి యజ్ఞఫలంగా బహూకరించారు. దీనికి పినాకం అని పేరు. ఈ శివధనుస్సును శివుడు త్రిపురాసురుని సంహారించడంకోసం సృష్టించాడు. ఈ త్రిపురాసురుడు ఒక జీవుణ్ణి ప్రతిబింబిస్తాడు అని అంతరార్థం ఉంది. అదెలా అంటే, త్రిపురాసురుడు పాలించే మూడుపురాలు అయినటువంటి కంచు, వెండి, బంగారములు వరుసగా జీవియొక్క స్థూల(విశ్వ), సూక్ష్మ(తైజస), కారణ (ప్రాజ్ఞ) శరీరాల్ని ప్రతిబింబిస్తాయి.

స్థూలశరీరం అంటే బాహ్యంగా ఈ విశ్వానికి కనిపించే శరీరం. జీవుడు ఈ శరీరంలో ఉన్నప్పుడు విశ్వుడు అంటారు. ఈ దేహానికి కంచులాగా విలువ లేదు. సూక్ష్మశరీరం అంటే కలలో ఉన్నప్పుడు మనకి కనిపించే శరీరం. అది కేవలం ఆలోచన తప్ప అక్కడ ఒక కాయం అన్నది ప్రస్తుటంగా ఉండదు. జీవుడు ఈ శరీరంలో ఉన్నప్పుడు తైజసుడు అంటారు. ఈ శరీరం వెండిలాంటిది. కారణం శరీరం అంటే నేను, నాది అనుకునేవేది లోపల ఏదయితే ఉందో అది. దీనినే అంతరాత్మ అంటారు. ఇది ఒక కూపంకోసంమాత్రమే పై రెండురకాల శరీరాలమీద ఆధారపడుతుంది. జీవుడు ఈ శరీరంలో ఉన్నప్పుడు ప్రాజ్ఞుడు అంటారు. ఇది బంగారంలా చాలా విలువయింది. శివుడు ప్రణవమనే ధనుస్సుతో, ఈ మూడుపురాలు అనబడే మూడురకాల శరీరాలని ఒకేసారి ఛేదించాడు. అప్పుడే త్రిపురాసురుడు అనబడే ఈ జీవుని సంహారం జరిగి మరుజన్మ ఉండదు.

ఈ మూడేకాక, మహాకారణశరీరం అని ఒకటి ఉంది. అది అందరూ గాఢనిద్రలో అనుభవించే స్థితి. దీనినే తురీయావస్థ అంటారు. ఈ స్థితిని మనం గుర్తించగలిగి ఆ పరమాత్మలో లయం అవటాన్నే మోక్షం అంటారు. జీవుడిని ఆ మోక్షానికి చేర్చవ చేసేదే ఓంకారం ఇన ధనుస్సు.

పాశం:- ఈశుడు పాశాన్ని పై ఎడమచేత్తో పట్టుకుని దర్శనమిస్తుంటాడు. రాగద్వేషాలను అదుపులో ఉంచుకోమని స్వామి వారిచేలో ఉన్న పాశం మనకు అవగాహనకుస్తాంది. ఈ పాశం మనకు ఆయన అవతారాల్లో పలివిధాలుగా గోచరిస్తుంటుంది.

అంకుశం:- స్వామి చేతిలో ఉన్న అంకుశం మనకు దిశానిర్దేశం చేస్తున్నట్టుగా ఉంటుంది.

పరశువు:- ఇది మనలోని చెడుభావాలను దూరంగా ఉంచమని చెబుతుంది.

బాణం:- 'బాణహస్తాయనమః' అని శివునినామం. చేతిలోని బాణం, మనలను చీకటినుండి వెలుగులోకి పయనించమని చెప్తాంది.

ఖడ్గం:- స్వామివారి ఖడ్గం మనమనసులో తలెత్తే చెడుఆలోచనలను మొగ్గలోనే తుంచేయమని చెప్తాంది.

ప్రదోషసమయంలో పరమేశ్వరుని పూజించినా, స్మరించినా,ధ్యానంచేసినా సత్యరమే అనుగ్రహించి కటాక్షించగల దయామయుడు.

ఓమ్ మహాలింగాయ నమః

శ్లో॥ ఆకాశం లింగం ఇత్యుక్తం పృథివీ తస్య పీఠికా ।
ఆలయం సర్వం దేవానాం లయనాత్ లింగముచ్యతే ॥

ఆకాశమే లింగం. భూమి దాని పీఠం. సమస్తదేవతలకు నిలయం. ఇందులోనే అంతాలయం చెందుతుంది. అందుకే ఈ సృష్టి సమస్తం శివమయం. సృష్టికి పూర్వం ఈ విశ్వమంతా నీటితో నిండి ఉన్నది. ఆ నీటినుంచి ఒక మహాతేజస్సు ఉద్భవించింది. ఆ తేజోమయరూపమే శివలింగంగా చెబుతారు. నిరాకారుడైన పరమాత్మను సేవించటమే లింగపూజ పరమార్థం.

భృగుమహర్షి శాపకారణంగా భూలోకంలో లింగరూపంలో ఈశ్వరారాధన జరుగుతున్నది.

శివలింగాలు ఐదురకాలుగా మనకు గోచరిస్తుంటాయి. తనంతటతానుగా అవతరించినది స్వయంభూలింగం. ధ్యానపూర్వకమైనది బిందులింగం. మంత్రపూర్వకమైనది ప్రతిష్ఠాలింగం. నాలుగడిచరలింగం. ఐదవది శివుని నిగ్రహరూపమైన గురులింగంగా పిలువబడుతున్నాయి.

శివాలయంలో మనం ప్రదక్షిణలు చేసేటప్పుడు ఏ దిక్కున ఆదిక్కు లింగదర్శనం సురించి నమస్కరించాలి. ఆలయంలోని లింగదర్శనం చేసుకొని ఆకాశంవైపు చూస్తూ ఓమ్ ఈశానాయ నమః అని నమస్కరించాలి. దిక్కులే అంబరములుగా గలిగిన దిగంబరుడైన ఈశ్వరుని అభిషేకాలతో అర్చించి నమస్కరిస్తే మనకోరికలన్నీ తీరుతాయి.

ఇవేకాక 1001 ముఖాలు కలిగిన లింగాన్ని ఆయ్యలింగమని, 108 ముఖాలున్న లింగాన్ని సారోట్యలింగమని, అష్టోత్తరలింగమని, పిలుస్తారు. ముఖాలు లేని లింగాన్ని అనాఖ్యలింగమంటారు. మనకు ముఖాలు లేని లింగాలే ఎక్కువ. ఐదుముఖాలున్న లింగాన్ని సర్వసమలింగమని అంటారు. నేపాల్‌లోని పశుపతినాథ్ ఆలయం& పంచముఖలింగరూపం. ఏ రూపంలో ఉన్న లింగంనైనా పూజించటానికి కావలసింది భక్తి శ్రద్ధలే. అభిషేకాలతో పూజిస్తే పరమేశ్వరుడు మన బాధలను పోగొడతాడు. అభిషేకమే పరమేశ్వరపూజలోని ప్రాముఖ్యత.

మనకు తెలిసిన పై లింగాలన్నీ శిలానిర్మితమైన లింగములే. అందులోకూడా నల్లరాతిలింగములే అధికం. ఈ శివలింగాన్నింటికి పంచామృతములు, గంధ, చందన, పసుపు, కుంకుమ మొదలైనద్రవ్యాలతో అభిషేకాలు చేయడం సర్వసాధారణం.

"ఈశ్వరో అభిషేక ప్రియః" అని అంటారు కదా ! శివలింగంపైన ఒక దోసెడునీరు పోసినా మనకు అనంత ఐశ్వర్యం సిద్ధిస్తుందని భక్తుల నమ్మిక. ఈశ్వరుడు ఐశ్వర్యప్రదాత. శివం అంటే సంతోషాన్ని కలుగజేసేది అని అంతరార్థం.

పైన చెప్పబడిన లింగములే కాక మనకు తెలిసి శివలింగరూపాలు అనేక ఉన్నాయి. వాటిలో దాదాపు ముప్పైరకాల శివలింగాలు ముఖ్యమైనవి. అపురూపమైనవిగా పేర్కొంటారు. అనేకరకాల అభిషేకపదార్థాలతో లింగములకు అర్చనలుచేసి అనంతఫలితాలు పొందినట్లుగా పురాణాల్లో వర్ణించబడింది. ఏ పదార్థంలో చేసిన లింగాన్ని పూజిస్తే ఏఏ ఫలితాలు కలుగుతాయో తెలుసుకుందాం.

గంధలింగం:- రెండుభాగాలు కస్తూరి, నాలుగుభాగాలు గంధం, మూడుభాగాలు కుంకుమ కలిపి తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే శివసాయుజ్యం లభిస్తుంది.

పుష్పలింగం:- నానావిధ సుగంధపుష్పాలతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే రాజాధిపత్యం కలుగుతుంది.

నవనీతలింగం:- వెన్నతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే కీర్తి,శౌభాగ్యాలు కలుగుతాయి.

రజోమయలింగం:- పూలపుప్పొడితో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే విద్యా ధనధ్యాన సిద్ధించడమేకాక శివసాయుజ్యాన్ని కూడా పొందగలం.

ధాన్యలింగం:- యవలు, గోధుమలు, బియ్యపు పిండితో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే సంపదలవృద్ధి మాత్రమేకాక సంతాన, సౌభాగ్యంకూడా కలుగుతుంది.

తిలపిష్టశ్యలింగం:- నువ్వులపిండితో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది.

లవణజలింగం:-హరిదళం,త్రికటుకం,ఉప్పులతో కలిపి తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే పశీకరణశక్తి లభిస్తుంది.

భస్మమయలింగం:-భస్మంతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే సర్వసిద్ధులు కలుగుతాయి.

శర్కారామయలింగం:- పంచదారతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే సుఖప్రదమైన జీవతం కలుగుతుంది.

సద్యోత్పలింగం:- ఈ లింగాన్ని పూజిస్తే ప్రీతి కలుగుతుంది.

వంశాంకురమయలింగం:- వెదరుమొలకలతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే వంశవృద్ధి కలుగుతుంది.

శేశస్థిలింగం:- వెంట్రుకలు, ఎముకలతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే వంశవృద్ధి కలుగుతుంది.

పిష్టమయలింగం:- పిండితో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే చక్కనివిద్య నస్తుంది.

దధిదుగ్ధలింగం:- దీనిని పూజిస్తే కీర్తిప్రతిష్టలు కలుగుతాయి.

ఫలోత్పలింగం:- ఫలాలతో తయారుచేసిన లింగాన్ని పూజిస్తే అన్నింటా ఉత్తమఫలితాలనందిస్తుంది.

ధాత్రిఫలజాతఫలింగం:-దీనిని అర్చిస్తే ముక్తి కలుగుతుంది.

దుర్వాకాండజలింగం:- గరికతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే అపమృత్యుభయాన్ని తొలగిస్తుంది.

కర్పూరజలింగం:- కర్పూరరజంతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే ముక్తి కలుగుతుంది.

ముక్తాలింగం:- ముత్యంతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే ఇష్టసిద్ధిని కలిగిస్తుంది.

నవద్వనిర్మితలింగం:- బంగారంతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే ముక్తిని కలిగిస్తుంది.

రజతలింగం:- వెండితో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే సర్వసంపదలను కలిగిస్తుంది.

ఇక్షుడి-కంచులింగం:- ముక్తిని ప్రసాదిస్తుంది.

ఇనుము-సీసపులింగం:- శత్రునాశనం చేస్తుంది.

అష్టధాతులింగం:- ఇది చర్మరోగాలను నివారిస్తుంది. సర్వసిద్ధిప్రదం.

వైడూర్యలింగం:- శత్రునాశనం చేయటమే కాక దృష్టిదోషాలను కూడా హరిస్తుంది.

స్ఫటికలింగం:- సర్వసిద్ధికరం, అనుకున్నకార్యాలను సఫలీకృతం చేస్తుంది.

నీలాఖండలింగం:- పటికబెల్లాలతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే ఆరోగ్యసిద్ధి కలుగుతుంది.

మరకతలింగం:- ముదురుఆకుపచ్చరంగులో కల మరకతశివలింగాన్ని పూజిస్తే సర్వవ్యాధులు తిలగి ఆరోగ్యం సిద్ధిస్తుంది.

పాదరసలింగం:- పాదరసంతో తయారుచేసిన శివలింగాన్ని పూజిస్తే అన్నిరకాల దోషాలనుంచి విముక్తి కలుగుతుంది. అనారోగ్యబాధలు తొలగిపోతాయి. వివాహప్రయత్నాలు సఫలమవుతాయి. దోషాలనుంచి విముక్తి కలుగుతుందని శాస్త్రాల్లో ఉంది.

ఇంతేకాక ఎవరు ఏ లింగాన్ని పూజిస్తే ఏఏ ఫలితాలు కలుగుతాయో మనపురాణాలు పేర్కొన్నాయి. బ్రహ్మవేత్తలు రసలింగాన్ని, క్షత్రియులు బాణలింగాన్ని, వ్యాపారస్తులు స్ఫటికలింగాన్ని, ఇతరులు శివలింగాన్ని పూజిస్తే సత్ఫలితాలు కలుగుతాయి. స్ఫటికలింగాన్ని ఎవ్వరైనా పూజించవచ్చు అన్నవిషయాన్ని లింగపురాణం వివరించింది.

శివశక్తులసమ్మేళనమే శివలింగరూపం. అందువల్ల ప్రపంచమైన ఊళ్లన్ని ఉద్భవిస్తుంది. దానివల్ల కలిగే ప్రతికూలఫలితాలు మనపై పడకుండా ఉండేందుకు శివలింగంపై జలధారను పోస్తుండాలి. ఆ ధారనుంచి సూక్ష్మమైన ఓంకారం ఉద్భవిస్తుంది. ఇదే నిర్గుణబ్రహ్మ. ఇలా జీవుడు మంత్రపూర్వక ధారాభిషేకంద్వారా నిర్గుణబ్రహ్మను తెలుసుకుంటారు.

ఇవేకాక ద్వాదశజ్యోతిర్లింగాలని, పంచభూతలింగాలని, పంచారామాల లింగాలని పరమేశ్వరునికి అర్చన అభిషేకాదులు చేస్తూ ఈశ్వరప్రసన్న పాత్రులవుతున్నారు. పవిత్రమైన భారతదేశంలో కొన్నివేల శివలింగాలను మనం దర్శించుకోవచ్చు. ఈశ్వరుడు ఐశ్వర్యప్రదాత ఏభూతిధారణం వైభవాలను కలిగిస్తుంది. ఈశ్వరుడికి ప్రీతిపాత్రమైన రుద్రాక్షధారణచేయటం "యద్యత్కరోమితత్ దఖిలంశంభోతవ పారాధనం" అంటే మనం చేసే ఏ పనైనా ఈశ్వరుని సేవే అవుతుంది.

వందే శంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాం పతిమ్।
వందే సూర్యశశాంకవహ్ని నయనం వందే ముకుందప్రియం
వందే భక్తజనాశ్రయం చ వరదం వందే శివంశంకరమ్॥

"ఓమ్ నమఃశివాయ" - న మ శి వా య మంత్రం ఓంకారంతో ప్రారంభమవుతుంది. "ఓమ్ మహా బీజాక్షరం". దీని నుంచి మిగిలిన అక్షరాలన్నీ ఆవిర్భవించాయని పెద్దలు చెబుతారు. ఈ మంత్రాల్లో ఉన్న అక్షరాలకు అర్థం, పరమార్థం రెండూ ఉన్నాయి. ఈ పంచాక్షరాలను పంచభూతాలని కూడా అంటారు. "న" అంటే భూమి, "మ" అంటే నీరు, "శి" అంటే నిప్పు, "వా" అంటే గాలి, "య" అంటే ఆకాశం, అని ఉన్న అర్థంకు కొందరు పెద్దలు నిర్వచనం చెప్పారు. ఈ మంత్రం ఆధ్యాత్మికంగా ఉపయోగపడుతుందని, ఈ మంత్రంవల్ల నాడులు పరిశుభ్రపడి, మనస్సు ప్రశాంతం అవుతుందని పండితులు చెబుతారు.

"లోకాస్సమస్తా సుఖినోభవన్తు"

మహాశివరాత్రి జాగరణ విశిష్టత !

మహాశివరాత్రి పరమపవిత్రమైనది. జాగరణ అనేది ఒక విశిష్టమైనది. మహా అంటే గొప్పది. శివరాత్రి మనిషి మనసుకు జ్ఞానం కలిగిస్తుంది. మహా శివుడికి అత్యంత ఇష్టమైనది శివరాత్రి కనుక మహాశివరాత్రిగా భావించి ఈ రాత్రి భక్తిభావంతో ఆధ్యాత్మికత కలిగిందిగా భావిస్తారు. ముఖ్యంగా జాగరణ అనగా మేలుకొని ఉండడం కానీ, మన మనసులో ఉన్న దుర్గుణాల నిర్మూలన కోసం ఉద్దేశించిందే ఈ శివరాత్రి. దైవ నామస్మరణతో కూడిన పరమపవిత్రమైనది మహాశివరాత్రి అని అంటారు. "ఓమ్ నమః శివాయ" అన్న నివసంవాక్షరీనామ జపంతో జాగరణ కార్యక్రమం నిర్వహిస్తే ముక్తి,భక్తి,శక్తి,మోక్షం లభిస్తాయి.

పరమశివుని నామ జపంతో దైనంబంధమైన శక్తులను పొందగలుగుతారని ప్రాచీనకాలంనుండి ప్రతీతి. జ్ఞానం అనే జాగరణతో అజ్ఞానం అనే చీకట్లు తొలగించుకోవాలి. అదే శివరాత్రి పరమార్థం. యోగం, ధ్యానం, శివనామజపంతో మహాశివరాత్రిజాగరణ నిర్వహించాలి. జ్యోతిర్లింగదర్శనం భాగ్యం కలిగించేంతటి పుణ్యప్రదం ఈ శివరాత్రి యోగభాగ్యం.

ఈ శివరాత్రినాడు జాగరణ ఏమిటి? ఎందుకు? అన్న సందేహం అందరికీ కలుగుతుంది. శివనామస్మరణతో చేసే జాగరణవల్ల ఈ రాత్రి అంతటా విశ్వజ్ఞానం వికసిస్తుంది. మనిషిలోని అహంకారం, అజ్ఞానం పారద్రోలి విజ్ఞానచైతన్యం కలిగిస్తుంది. అదే శివరాత్రి జాగరణ విశిష్టత. రాత్రంతా మేలుకోవటం అనేది భక్తిచింతనతోనే గడపడం. ఇతరవ్యాపకాలు వదులుకోవడంలాంటివి. అదే ఈ మహాశివరాత్రి పరమపదసోపానం. ఇందువల్ల జ్ఞానసొభాగ్యం కలుగుతుందని భావిస్తారు.

పరమశివుడు ఆదిశంకరుడు. సకలలోకైక జగదీశ్వరుడు. విశాలవిశ్వానికి అధిపతి. మహాశివరాత్రి పర్వదినంనాడు ఉపవాసంతో కూడిన జాగరణ అవసరం. ఉపవాసంవల్ల శరీరారోగ్యం బాగుపడుతుంది. వృద్ధాప్యంభారం తగ్గుతుంది. ఈ దీక్షవల్ల మనశరీరానికి కావలసిన గ్లూకోజ్, ఎమినోయాసిడ్లువంటివి లభిస్తాయి. ఈ విషయం శాస్త్రీయ పరిశోధనలవల్ల మనకు తెలిసింది. విశ్వజగతిలో మానవసృష్టి ఒక అద్భుతం. సకలచరాచరసృష్టిలో శివకేశవులను ఆరాధించడం అదినుంచి వచ్చింది. ఓంకారస్వరూపం పరమశివుని ప్రతిరూపం అనే అందరూ గ్రహించాలి.

ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినం రోజు ఉపవాసం, దీక్షతోబాటు జాగరణదీక్ష మహాపుణ్యప్రదం. శరీరారోగ్యం వికసించడానికి ఉపవాసం ఎంతో ఉపయోగపడుతుంది. మహాశివరాత్రిపర్వదినం శుభసమయాన ఉదయం ఉపవాసం రాత్రి జాగరణదీక్ష చేస్తారు కొందరు. మరికొందరు ఉదయం భక్తితో ఆరాధించి రాత్రి జాగరణ, ఉపవాసదీక్ష ఆచరిస్తారు. ఏది చేసినా పరమశివునికి ప్రీతిపాత్రమే.మహాశివరాత్రి పండుగరోజేన జాగరణ, ఉపవాసం, భక్తిశ్రద్ధలతో అారాధన, శివలింగార్చన, అభిషేకం చేయడం శివభక్తికి నిదర్శనం. ఆ కోవలేనే ఒక వేటగాడు వేటతో విసిగి ఒక చెట్టుఎక్కాడు. ఆ చెట్టు క్రిందున్న శివలింగాన్ని తనకు తెలీకుండానే జాగరణ, ఉపవాసంతో అర్చించి శివసాయుజ్యాన్ని పొందాడు.

మహాశివరాత్రి ముక్తిప్రదం, పరమపదసోపానం అని అందరూ గ్రహించాలి. ఈ శివరాత్రిని ఇంద్రియనిగ్రహంతో స్వాగతించాలి. అప్పుడే ఈ శివరాత్రికి పరమార్థం చేకూరుతుంది. భక్తిదాయకం,ముక్తిదాయకం అయిన మహాశివరాత్రి పర్వదినం సకలలోకైక పుణ్యదినం.

ద్వాదశజ్యోతిర్లింగాలు

1. సోమనాథలింగేశ్వరస్వామి :। చంద్రుడు సొరాష్ట్రంలో ఉన్న ప్రభాసతీర్థంవద్ద పార్థివలింగాన్ని ప్రతిష్ఠించి. మృత్యుంజయ మహామంత్రాన్ని జపించి కుష్ఠువ్యాధి విముక్తుడయ్యాడు. ఆ చంద్రుని కోరికమేరకే ఇక్కడ సోమనాథేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

2. శ్రీశైలమల్లికార్జున లింగేశ్వరస్వామి:- చంద్రావతిఅను కన్యక శ్రీశైలంనందున్న జ్యోతిర్లింగానికి మల్లెమాలను సమర్పించగా, అవి ఎప్పటికీ వాడిపోనివిధంగా పరమిచ్చాదట స్వామి. అలా స్వామి శ్రీశైలమల్లికార్జున జ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

3. మహాకాళలింగేశ్వరస్వామి:- వేదప్రియుడనే భక్తుడు అవంతికపట్టణంలో దూషణుడనే రాక్షసుడిబారి నుండి రక్షణ పొందేందుకు తన ఇంట్లోనే పార్థివలింగాన్ని ప్రతిష్ఠించి ప్రార్థించాడు. స్వామి ప్రత్యక్షమై అతనికోరికమేరకు అక్కడే మహాకాళేశ్వర జ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

4. ఓంకారలింగేశ్వరస్వామి:- పర్వతరాజైన వింధ్యుడు తన శిఖరంపై ఓంకారయంత్రాన్ని దాని మధ్యలోపార్థివలింగాన్ని ప్రతిష్ఠించి ప్రార్థించగా స్వామి ప్రత్యక్షమై అరెండింటినీ కలిపి ఓంకారేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

5. వైద్యనాథలింగేశ్వరస్వామి:- రావణాసురుడు తన తల్లి లింగపూజార్థమై కైలాసానికెళ్ళి శివుణ్ణే అడిగి శివుని ఆత్మలింగాన్ని తీసుకుకొచ్చిన లింగాన్ని బ్రహ్మాండ్రాదులు దర్శించి మానవుల దీర్ఘవ్యాధులనివారణకు ఇక్కడ వైద్యనాథజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

6. భీమశకలలింగేశ్వరస్వామి:- సహ్యాద్రిపర్వతాల్లో కర్కటి, విరాధుడు దశనే రాక్షసులకుమారుడు భీముడు. ఇతని బారినుండి కాపాడమంటూ సుదక్షిణుడనే రాజు పార్థివలింగాన్ని ప్రతిష్ఠించి ప్రార్థించగా స్వామి ప్రత్యక్షమై భీముణ్ణి సంహరించి భీమేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

7. రామలింగేశ్వరస్వామి:- శ్రీరాముడు రావణసంహారంలో బ్రహ్మహత్యాదోషనివారణకు శివలింగపూజకు ఆంజనేయుణ్ణి కైలాసానికి పంపగా అతను ఎంతకూ రాలేదని తానే ఒక సైకతలింగాన్ని ప్రతిష్ఠించి పూజించాడు. ఆ లింగమే రామలింగేశ్వర జ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందింది.

8. నాగలింగేశ్వరస్వామి:- దారుకుడు దారుక రాక్షసదంపతులు ఆగడాలు అరికట్టాల్సిందిగా సుప్రియుడు చెఱసాలలో ఉన్న వారిచేత శివనామసంకీర్తనలు చేయించగా అక్కడికి నాగసర్పం ప్రవేశించి ఆ రాక్షసులను హతమార్చింది. ఆ భక్తుడి కోరికమేరకు ఆ సర్పం శిరస్సుపై ఉన్న మణియే నాగేశ్వర జ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందింది.

9. కాశీవిశ్వేశ్వరలింగేశ్వరస్వామి:- కాశీలో బ్రహ్మ విష్ణువులు శివుణ్ణి ఇక్కడే శాశ్వతంగా నిలిచి సృష్టిని చల్లగా కాపాడాలని ప్రార్థించగా కాశీవిశ్వేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

10. త్ర్యంబకలింగేశ్వరస్వామి:- బ్రహ్మగిరిపై తపస్సు చేసుకుంటున్న గౌతముడు ఆవుదూడల మరణానికి చింతిస్తూ శివుడికై తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై అతని ప్రార్థనమేరకు త్ర్యంబకేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

11. కేదారలింగేశ్వరస్వామి:- బదరికావనంనందు నరనారాయణులనే మహర్షులు కేదారక్షేత్రంలో పార్థివలింగాన్ని ప్రతిష్ఠించి పూజించగా స్వామి ప్రత్యక్షమై భక్తులకు వైవల్యాన్ని ప్రసాదించాలనే వారికోరికమేరకు కేదారేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

12. ఘృష్ణలింగేశ్వరస్వామి:- వేదగిరి అనే ఊళ్లో ఘృష్ణ అనే ఓ భక్తురాలి సద్భక్తికి, సత్ప్రవర్తనకు సంతసించి ఆమె పేరుమీదనే ఘృష్ణేశ్వరజ్యోతిర్లింగంగా ఆవిర్భవించి ప్రసిద్ధిపొందాడు.

కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలా?

సిట్రస్ ఆధారిత వస్తువులపై మక్కువ ఉన్నవారికి, లెమన్ వోర్పానా మొక్క ఖచ్చితంగా హిట్ అవుతుంది. నిమ్మకాయ లెమన్ వోర్పానా చిన్న నిమ్మకాయలా కనిపిస్తుంది. దీని ఆకులు నిగనిగలాడే ఆకుపచ్చ రంగులో ఉంటాయి. మరియు దాని ఆకులు తీపి మరియు అదే సమయంలో నిమ్మ వాసన. కాబట్టి వాటిని పానీయాలు, సలాడ్లు, జెల్లీలు, ఉడకబెట్టిన పులుసులు, సూప్‌లు, చేపలు మరియు మాంసాలకు కలుపుతారు.

కొన్నిసార్లు, నిమ్మకాయకు బదులుగా నిమ్మకాయ సువాసన కలిగిన నిమ్మకాయ వెర్పానా మొక్క యొక్క ఆకులను ఆహారంలో కలుపుతారు. ఈ ఆకులను ఆహారంలో సువాసన కోసమే కాకుండా వాటిలో ఉండే పోషకాల కోసం కూడా కలుపుతారు.

1. అలసిపోయిన కండరాలను నయం చేస్తుంది లెమన్ వోర్పానాలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి న్యూట్రోఫిల్స్ అనే తెల్ల రక్తకణాలను ఆక్సీకరణం వల్ల దెబ్బతినకుండా నిరోధిస్తాయి. ఇది మన రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. మనం రోజూ వ్యాయామాలు చేసినప్పుడు, ఆ వ్యాయామాలు పూర్తి చేసిన తర్వాత మన కండరాలు నొప్పులుగా ఉంటాయి. మనం చాలా తేలికగా కదలలేము. ఈ సమస్యను పరిష్కరించడానికి లెమన్ వోర్పానా సహాయం చేస్తుంది. లెమన్ వోర్పానాలో సారం నుండి సేకరించిన యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లపై ఒక అధ్యయనం నిర్వహించబడింది. ఆరోగ్యకరమైన పురుష వాలంటీర్లు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. లెమన్ వోర్పానా రసం తాగిన తర్వాత 3 వారాల పాటు 90 నిమిషాల పరుగు చేయాలని కోరారు. వారు పరిగెత్తినప్పుడు, వారి యాంటీఆక్సిడెంట్ ఎంజైమ్ కార్యకలాపాలు, ఆక్సీకరణ ఒత్తిడి గుర్తులు, తాపజనక లేదా అలెర్జీ సైటోకైన్‌లు మరియు కండరాల నష్ట నిశితంగా పరిశీలించబడ్డాయి. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్పానా సారంలోని యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్లు ఎక్కువ దూరం పరుగెత్తడం వల్ల కండరాలకు కలిగే నష్టాన్ని తగ్గించి, కండరాల పుండ్లు ఏర్పడకుండా నివారిస్తాయని కనుగొనబడింది. మరియు లెమన్ వెర్పానా సారం వ్యాయామం చేయడానికి మన శరీరం యొక్క సెల్యులార్ అనుసరణలను నిరోధించకుండా ఈ ప్రభావాన్ని చేసిందని కనుగొనబడింది. దీనితో, లెమన్ వోర్పానా సారం వ్యాయామానికి అనుగుణంగా ఉంటుంది మరియు శరీరానికి హాని కలిగించకుండా కండరాలను బలపరుస్తుంది, కండరాల నొప్పిని తగ్గిస్తుంది.

2. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది వయసు పెరిగేకొద్దీ కీళ్లపై అదనపు జాగ్రత్తలు తీసుకోవాలి. నిమ్మకాయ వెర్పానా కీళ్లను బలంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుందని ఒక అధ్యయనం సూచిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే నిమ్మకాయ జ్యూస్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ (ఫిష్ ఆయిల్)లిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల మన కీళ్లను ఆరోగ్యంగా ఉంచవచ్చని ఒక అధ్యయనంలో తేలింది. ఈ అధ్యయనంలో, కీళ్ల నొప్పులు మరియు అసౌకర్యంతో బాధపడుతున్న 45 మంది రోగులు పాల్గొన్నారు. వారిలో కొందరు 9 వారాల పాటు లెమన్ వోర్పానా రసాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారు. ఇతరులు దీనిని ప్లేసిబోగా తీసుకున్నారు. ఈ అధ్యయనం ముగింపులో, లెమన్ వోర్పానా సారాన్ని డైటరీ సప్లిమెంట్‌గా తీసుకున్న వారికి కీళ్ల నొప్పులు గణనీయంగా తగ్గాయని మరియు వారి శరీర బరువు పెరుగుతుందని కనుగొనబడింది, అయితే లెమన్ వోర్పానా ప్లేసిబోగా తీసుకున్న వారు అలా చేయలేదు. మరియు ఈ అధ్యయనం ప్రారంభించిన 3 నుండి 4 వారాలలో ఈ సానుకూల ప్రభావం సంభవించిందని కనుగొంది. అయితే, లెమన్ వోర్పానాను మన ప్రధాన భోజనానికి ప్రత్యామ్నాయంగా తీసుకుంటే మరియు పూర్తి ప్రయోజనాలను పొందవచ్చో తెలుసుకోవడానికి మరిన్ని పరిశోధనలు జరగాలి.

3. స్టాఫ్ ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది చర్మంపై దద్దుర్లు, వికారం, వాంతులు, అతిసారం, నిర్జలీకరణం, తక్కువ రక్తపోటు మరియు కొన్ని తీవ్రమైన అనారోగ్యాలు స్టాఫ్ ఇన్ఫెక్షన్ వల్ల సంభవించవచ్చు. యాంటీబయాటిక్ నిరోధకతను ఎదుర్కోవడం కొంచెం కష్టం. అయితే, వాటిని సహజంగా నయం చేయడం చాలా ముఖ్యం. లెమన్ వోర్పానానుండి సేకరించిన ఇథనాల్ వివిధ రకాల క్లినికల్ లాబొరేటరీ అధ్యయనాలలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిరోధిస్తుంది. స్టాఫ్‌తో చర్మవ్యాధులు ఉన్న జంతువులలో ఇటీవలి అధ్యయనం నిర్వహించబడింది. అధ్యయనానికి గురైన జంతువులను 4 గ్రూపులుగా విభజించారు. వారికి 7 రోజుల పాటు ఎటువంటి చికిత్స అందించబడలేదు, లెమన్ వెర్పానా సారం నుండి తీసిన ఇథనాల్‌తో తయారు చేసిన లేపనం వారి చర్మానికి పూయబడింది లేదా నిమ్మకాయ వెర్పానా సారంతో ఇంజెక్ట్ చేయబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి. అధ్యయనం ముగింపులో, లెమన్ వెర్పానా నుండి సేకరించిన లేపనం విజయవంతంగా పని చేసి, దాని ప్రారంభ దశలో స్టెఫిలోకాకస్ ఆరియస్ పెరుగుదలను నిలిపివేసినట్లు కనుగొనబడింది. ఆ తరువాత, జంతువులలో చర్మవ్యాధి యొక్క వైద్యం రేటు మరియు చర్మ వ్యాధిలో చీము అధ్యయనం చేయబడ్డాయి.

4. మల్టిపుల్ స్క్లెరోసిస్ నివారిస్తుంది మల్టిపుల్ స్క్లెరోసిస్ దృష్టి నష్టం, నొప్పి, అలసట, బలహీనమైన సమన్వయం మరియు ఇతర లక్షణాలను కలిగిస్తుంది. అయితే, వారి ప్రభావం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. గట్టి చర్మ వ్యాధుల విషయంలో, శరీరంలో వాపు లేదా అలెర్జీలు సంభవిస్తాయి. కానీ లెమన్ వోబెనా ఈ సమస్యను పరిష్కరిస్తుంది. 2014లో వెన్నుపాము పక్షవాతంతో బాధపడుతున్న 30 మందిపై ఒక అధ్యయనం జరిగింది. వారికి సప్లిమెంట్‌గా యాంటీఆక్సిడెంట్ అధికంగా ఉండే లెమన్ వోర్పానా జ్యూస్ ఇవ్వబడింది. ఈ అధ్యయనం ముగింపులో, సెకండరీ వెన్నెముక వ్యాధులతో బాధపడుతున్న చాలా మంది రోగులు నిమ్మకాయ సారాన్ని సప్లిమెంట్‌గా తీసుకున్నారని వారి సి యాంటీబాడీ ప్రోటీన్ స్థాయిలలో తగ్గుదల ఉందని కనుగొనబడింది. కాలేయం మరియు వాపులో ఉత్పత్తి చేయబడిన సి-రియాక్టివ్ ప్రోటీన్ కోసం రక్త పరీక్షల ఆధారంగా, వెన్నుపాము వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులలో వాపు మరియు అలెర్జీలను తగ్గించడానికి పరిశోధకులు నిమ్మకాయ వెర్పానాను చూపించారు.

5. ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది 2016 సర్వే ప్రకారం 18 ఏళ్లు పైబడిన దాదాపు 1.9 మిలియన్ల మంది అధిక బరువుతో ఉన్నారు. అధిక బరువు మధుమేహం, గుండె జబ్బులు మరియు క్యాన్సర్‌కు దారి తీస్తుంది. కాబట్టి శరీర బరువును సమతుల్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. నిమ్మకాయ వెర్పానా ఊబకాయాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తదుపరి అధ్యయనం సూచిస్తుంది. జంతువులతో ఒక అధ్యయనం నిర్వహించబడింది. స్థూలకాయంతో సంబంధం ఉన్న జీవక్రియ సమస్యలను మెరుగుపరిచేందుకు నిమ్మకాయ వెర్పానాలో ఉండే యాంటీఆక్సిడెంట్ ఇన్హిబిటర్ల సామర్థ్యం ప్రత్యేకంగా ఫాస్ఫోలిపిడ్‌లకు సంబంధించి పరిశీలించబడింది. చివరగా, లెమన్ వెర్పానా నుండి తీసిన సారం శరీరంలో ట్రైగ్లిజరైడ్ ఏర్పడకుండా నిరోధిస్తుందని, మంటను తగ్గించిందని మరియు ఆక్సీకరణ ఒత్తిడికి వ్యతిరేకంగా పోరాడుతుందని పరిశోధకులు కనుగొన్నారు. మొత్తంమీద నిమ్మకాయ వొబ్బేనా వోబుస్కాపైడ్ కంటే మెరుగ్గా పనిచేస్తుందని కనుగొన్నారు.

చివరగా 2017లో 54 మంది అధిక బరువు గల మహిళలతో ఒక క్లినికల్ అధ్యయనం నిర్వహించబడింది. వివిధ రకాల మందార (మందార సబ్దరిఫా) మరియు నిమ్మకాయ వోబ్బెనా (అలోసియా (ట్రిఫిల్లా) వారికి సప్లిమెంట్‌లుగా ఇవ్వబడ్డాయి మరియు వాటి ప్రభావాలను పర్యవేక్షించారు. చివరగా, ఒక నెల తర్వాత, ప్రతిరోజూ 500 గ్రాముల నిమ్మకాయ మరియు మందారను సప్లిమెంట్‌గా ఇచ్చిన మహిళలకు కడుపు నిండుగా మరియు అదే సమయంలో ఆకలి తక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది. కానీ వీటిని ప్లేసిబోగా తీసుకున్న వారు ఈ ప్రభావాలను అనుభవించలేదని కూడా కనుగొనబడింది. కాలక్రమేణా ఈ వ్యత్యాసం పెరిగినట్లు కూడా కనుగొనబడింది.

పుట్టగొడుగులు తింటే.. క్యాన్సర్ రాదా..?

పుట్టగొడుగులు.. వీటినే మష్రూమ్స్ అని కూడా అంటాం. ఇవి వెజటేరియన్స్‌కు.. నాన్‌వెజ్ అనే చెప్పుకోవచ్చు. శాఖాహారులకు ప్రొటీన్ అందించే సూపర్ ఫుడ్ అని చెప్పుకోవచ్చు. ఎన్నో ఎళ్లుగా పుట్టగొడుగులను ఆహారంగానూ, ఔషదాల్లోనూ ఉపయోగిస్తున్నారు. పుట్టగొడుగు మన డైట్‌లో తీసుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. మష్రూమ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్-బి1, బి2, బి9, బి12, విటమిన్-సి, విటమిన్-డి2 ఉంటాయి. పుట్ట గొడుగుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచేందుకు సహాయపడతాయి. ఇవి క్యాన్సర్ రాకుండా, శరీల అవయవాల్లో ఇన్ఫ్లమేషన్ తగ్గించేందుకు తోడ్పడతాయి.

ప్రముఖ పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా మన డైట్‌లో పుట్టగొడుగలను చేర్చుకోవాలని సిఫార్సు చేశారు. పుట్టగొడుగులు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను.. ఇన్‌స్టా పోస్ట్‌లో షేర్ చేశారు. మష్రూమ్స్‌లో ఫ్యాట్ ఉండదు, సోడియం తక్కువగా ఉంటుంది, కేలరీలు తక్కువగా ఉంటాయి, కొలెస్ట్రాల్ ఉండవు, అలాగే ఫైబర్, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి అని లవ్‌నీత్ బాత్రా అన్నారు. వర్షాకాలంలో మష్రూమ్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ దరిచేరవని అన్నారు.

గుండెకు మంచిది.. మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. గుండె ఆరోగ్యానికి మంచిదని పోషకాహార నిపుణురాలు లవ్‌నీత్ బాత్రా అన్నారు. వీటిలో సోడియం తక్కువగా, పొటాషియం మెండుగా ఉంటుంది. పుట్టగొడుగులు తింటే.. శరీరంలో సోడియం స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. హైపర్‌టెన్షన్‌తో బాధపడేవారు పుట్టగొడుగులు తినాలని లవ్‌నీత్ బాత్రా సూచించారు.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. పుట్టగొడుగులలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. పుట్టగొడుగులలో ఉండే.. ఒలిగోశాకరైడ్‌లు పేగులో ప్రీబయోటిక్‌గా పనిచేస్తాయి. ఇవి గట్ బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తాయి. పుట్టగొడుగులు తింటే.. పేగు వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

క్యాన్సర్‌తో పోరాడుతుంది.. పుట్టగొడుగులలో ఉండే లినోలిక్ యాసిడ్ యాంటీ కార్సినోజెనిక్ కాంపౌండ్‌గా పనిచేస్తుంది. శరీరంలో అధిక ఈస్ట్రోజెన్ స్థాయిల వల్ల కలిగే హానికరమైన ప్రభావాలను అణిచివేసేందుకు. ఇది రొమ్ము క్యాన్సర్ నుంచి రక్షించడంలో సహాయపడుతుంది.

డిప్రెషన్ తగ్గుతుంది.. పుట్టగొడుగులు శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని స్టేట్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్ అధ్యయనంలో వెల్లడైంది. సుమారు 11 ఏళ్ల పాటు 24 వేల మంది ఆహార అలవాట్లను పరిశీలించి ఈ విషయాన్ని గుర్తించారు. పుట్ట గొడుగులు తినేవారికి డిప్రెషన్ వచ్చే అవకాశం తక్కువగా ఉంటున్నట్టు తేల్చారు. పుట్ట గొడుగుల్లోని ఎర్గోథియోనీన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది మన శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను అడ్డుకుంటుంది. పుట్టగొడుగుల్లో ఆందోళనను తగ్గించే పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది.

అందాన్ని పెంచుతుంది.. పుట్టగొడుగులను సౌందర్య ఉత్పత్తులలోనూ వాడతారు. మష్రూమ్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. చర్మం ముడతల నివారణగానూ, కణాలను పునరుజ్జీవింప చేయడంలోనూ సహాయపడుతుంది. పుట్ట గొడుగుల్లో ఉండే పోషకాలు, ఔషధ గుణాలు ముఖకాంతిని పెంచుతాయి. అందుకే యాంటీ ఏజింగ్ క్రీములు, లోషన్లు, సీరమ్స్ తయారీలో పుట్ట గొడుగుల సూనెలను ఉపయోగిస్తుంటారు. పుట్టగొడుగులను ఆహారంలో భాగం చేసుకుంటే చర్మం పొడిబారడం సమస్య తగ్గుతుంది.

భుజం నొప్పి వస్తే ఈ విషయంలో అస్సలు నిర్లక్ష్యం వద్దు



ఎలాంటి నొప్పి అయినా అంటే కండరాలు, ఎముకల దగ్గరైనా ఉన్నప్పుడు దాన్ని ఏలైనంత వరకూ కంట్రోల్‌లో ఉంచుకోవాలి. ఎప్పుడూ కూడా ఆ నొప్పిని పెంచుకోకూడదు. ఎందుకంటే నొప్పి మొదలైన తర్వాత మనం భరించగలం. కానీ, కొన్ని స్టేజెస్ దాటిన తరువాత దాన్ని మనం భరించలేం. అందువల్ల ఎప్పుడూ కూడా స్టార్టింగ్ స్టేజ్‌లోనే జాగ్రత్త పడాలి. అంతేకాక, ఎప్పుడైతే ఒకసారి ఎలాంటి నొప్పి అయినా ప్రోగ్రెస్‌గా ఉందంటే పెరిఫెరల్ రీజియన్స్‌ను ఎఫెక్ట్ చేసే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

భుజం నొప్పికి కారణం.. ఎప్పుడైతే మీకు భుజం నొప్పి వచ్చిందో దానికి కారణం మీ అలసట అని గుర్తించాలి. కానీ, ఎప్పుడైతే మీరు డాక్టర్‌ను సంప్రదించి చెకప్ చేయించుకుంటారో అప్పుడే మీకు సరైన కారణం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా కనుక భుజం నొప్పితో బాధపడుతుంటే మరింత జాగ్రత్గా ఉండాలని గుర్తుంచుకోండి. ఒకవేళ మీరు భుజం నొప్పితో కొద్ది రోజుల పాటు బాధపడుతూ ఉంది మెడ, భుజాల వద్ద ఏదో తెలియని సెన్సేషన్, బాగా స్టిఫ్‌గా ఉండడం వంటి లక్షణాలను ఎదుర్కొంటే మీరు సరైన విధంగా నిద్రపోలేదని అర్థం. అంటే పక్కకు తిరిగి నిద్రపోయే సమయంలో భుజాల పై ఒత్తిడి పడి సరైన పొజిషన్‌లో లేనప్పుడు ఇలాంటి నొప్పి వస్తుంది. కాబట్టి నిద్రపోయే సమయంలో జాగ్రత్త వహించాలి. ఒకవేళ కనుక కొద్ది రోజుల వరకు ఈ సమస్య తగ్గకపోతే అది సీరియస్‌గానే మీరు భావించాలి.

ఒకవేళ మీ భుజాలను, మెడ భాగాలను సరైన విధంగా కదిలించకపోతే దానికి చాలా కారణాలు ఉన్నాయి. అవే వాపు, ఫ్రాక్చర్, ఆర్థరైటిస్, భుజం భాగంలో ఉండే నరాలకు ఇబ్బంది కలగడం వలన పూర్తిగా కదిలించలేక పోతారు. ప్రాజెక్ట్ షౌల్డర్, సహజంగా ఈ సమస్య సరైన లైఫ్ స్టైల్ లేకపోవడం వల్ల వస్తుంది.

ప్రాజెక్ట్ షౌల్డర్ అంటే పూర్తిగా చేతిని కదల్చలేకపోవడం, భుజాలను మూవ్ చేసే సమయంలో నొప్పి. ఇదే పరిస్థితి కొనసాగితే భుజాలు బలహీనంగా మారతాయి. పైగా ఎప్పుడైతే భుజాల నొప్పి వచ్చి, బలహీనంగా మారతాయో అప్పుడు రోటేర్ కఫ్ లిగమెంట్, torn ligament, ఎముకలు జాయింట్ టిష్యూకి తగలడం, వంటి మొదలైన సమస్యలు తలెత్తుతాయి. ఇటువంటి సమస్యలలో మీరు బాధ పడుతుంటే కనుక బరువైన వస్తువులను కూడా మీరు మోయలేరు.

ఎందుకు నిర్లక్ష్యం చేయొద్దు.. ? ఏలైనంత త్వరగా మీ భుజాల నొప్పిని తగ్గించుకుంటే మేలని నిపుణులు చెబుతున్నారు. భుజాల నొప్పి సమస్యతో బాధపడుతూ సరైన ట్రీట్మెంట్ చేయించుకోకపోతే ప్రమాదం మరింత ఎక్కువ అవుతుంది. మన శరీర భాగాలలో మూమెంట్స్ చేయడానికి కదలడానికి భాగాల పని తీరు బాగుండేనే ఎలాంటి సపర్డ్ లేకుండా మనం జీవించగలం. కాబట్టి భుజం నొప్పి వంటి సమస్యలను ఏలైనంత త్వరగా తగ్గించుకోవడానికి ప్రయత్నించండి. కొన్ని రకాల కండరాలు, జాయింట్స్, లిగమెంట్స్, టెండ్లన్స్ మన భుజాలను కదపడానికి సహాయ పడతాయి. భుజాల వల్లనే మనం రాయడం, టైపింగ్ చేయడం, వస్తువులను పట్టుకోవడం, లాగడం వంటి మొదలైన పనులు చేస్తాము. ఆలాంటప్పుడు మీ భుజాలను ఏలైనంత వరకు ఫ్లెక్సిబుల్‌గా ఉంచుకోవాలి.

నొప్పి ఎందుకు వస్తుంది...? బాగా అలసిపోవడం వల్ల భుజాల నొప్పి వస్తుంది. కానీ కొంత శాతం మందిలో ఎన్నో రకాల సమస్యలు వల్ల కూడా భుజం నొప్పి వస్తుంది అవి ఏంటంటే టెండొనైటిస్, ఇన్ఫ్లమేషన్, భుజాల స్టైబిలిటీ లేకపోవడం, షౌల్డర్ డిస్ లొకేషన్ కావడం, కాలర్ బోన్స్, ఆర్మ్ బోన్ ఫ్రాక్చర్ అవ్వడం, ప్రొజ్ షౌల్డర్, టార్న్ టెన్‌డాన్స్, ఆర్థరైటిస్. ప్రొజ్ షౌల్డర్‌కు గల కారణం ఏంటంటే దయూబెటిస్. ఎవరైతే దయూబెటిస్ సమస్యతో దీర్ఘకాలికంగా బాధ పడతారో వారికి ప్రొజెక్ట్ షౌల్డర్ సమస్య వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

భుజాల నొప్పి అనేది మెడకు సంబంధించిన, జాయింట్‌లకు సంబంధించిన సమస్యల ద్వారా కూడా వస్తుంది. అవే గ్లెనోహ్యూమరల్ జాయింట్, అక్రోమైక్లవిక్యులర్ జాయింట్, రొటేటర్ కఫ్, భుజాల వద్ద ఉన్న ఇతర సాఫ్ట్ టిష్యూస్ కారణంగా కూడా భుజాల నొప్పితో బాధపడాల్సి ఉంటుంది. అయితే సహజంగా ఎక్కువ శాతం మందిలో భుజాల నొప్పి అనేదిరొటేట్ కఫ్ వల్ల వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మిగిలిన శాతం వారిలో అయితే మజిల్ ఇన్ బ్యాలెన్స్, ఆర్థరైటిస్, ల్యాబరల్ టియర్స్ వల్ల వస్తుంది.

కళ్ళు ఇలా ఉంటే ఐరన్ లోపం ఉన్నట్లే



ఎప్పుడైతే శరీరంలో పోషక విలువలకు సంబంధించిన లోపం కలుగుతుందో అప్పుడు మన శరీరంలో జరిగేటువంటి ప్రక్రియలు సరిగ్గా జరగవు. దాంతో ఆ డెఫిషియన్సీకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా తలెత్తుతాయి. ముఖ్యంగా ఐరన్ డెఫిషియన్సీ ఎక్కువ మంది ఎదుర్కొంటున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది.

మన శరీరంలో రెడ్ బ్లడ్ సెల్స్ ఎంతో అవసరం. వీటి వల్ల ఆక్సిజన్ లంగ్స్ ద్వారా అందదమే కాకుండా కార్బన్ డయాక్సైడ్ వదలడానికి కూడా సహాయం చేస్తాయి. ఎప్పుడైతే ఐరన్ లెవెల్స్ అనేవి శరీరంలో సరైన విధంగా ఉంటాయో దాని ప్రకారం రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి బాగుంటుంది. ఒకవేళ శరీరంలో ఐరన్ డెఫిషియన్సీ ఉన్నా లేక సరిపడా ఐరన్ లేకపోయినా ఎన్నో లక్షణాలు కనబడతాయి.

ముఖ్యంగా నీరసం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది కలగడం వంటివి ఉంటాయి. అంతేకాకుండా ఐరన్ డెఫిషియన్సీ వల్ల చాలా ప్రమాదకరమైన కండిషన్‌ను ఎదుర్కొవాల్సి ఉంటుంది అదే ఎనీమియా. ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీ సమస్యను ఎదుర్కొంటారు ఆ సమస్యనే అనీమియా అంటారు.

ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి పై ఎఫెక్ట్.. ఎప్పుడైతే శరీరంలో ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడుతుందో అప్పుడు రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తి తగ్గిపోతుంది. దాంతో శరీరంలో జరిగేటువంటి ఎన్నో ప్రక్రియలపై ప్రభావం చూపుతుంది. అంతే కాకుండా కంటి ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. అందువల్లే డాక్టర్స్ ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి పై చాలా ప్రభావం ఉంటుందని, తగిన జాగ్రత్తలు తీసుకుంటేనే కంటి చూపు మెరుగైన విధంగా ఉంటుందని చెబుతారు.

ఎప్పుడైతే శరీరంలో ఐరన్ డెఫిషియెన్సీ ఏర్పడుతుందో అప్పుడు కంటి భాగంలో ఉండేటువంటి టిష్యూలకు సరిపడ ఆక్సిజన్ అందదు. దాంతో కళ్ళ రంగు మారిపోతుంది. ఈ లక్షణాన్ని మీరు ఎదుర్కొంటే మరింత జాగ్రత్త పడాలి.

ఐరన్ డెఫిషియన్సీ వల్ల కంటి రంగు మారటంతో పాటు కంటి రెప్పలపై కూడా ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎప్పుడైతే మీరు నీరసంగా, బలహీనంగా ఉన్నప్పుడు డాక్టర్‌ను సంప్రదిస్తారో అప్పుడు బేసిక్ ఎగ్జామినేషన్‌లో కంటిని కూడా చెక్ చేస్తూ ఉంటారు. అదేంటంటే కంటి కింది భాగంలో ఉండే కను రెప్పను చెక్ చేసి మీ ఆరోగ్యాన్ని గమనిస్తారు. అలా టెస్ట్ చేయడానికి గల కారణం ఐరన్ డెఫిషియన్సీ ఉందని, అది కంటి కింది భాగంలోనే కనబడుతుంది.

అందుకే కంటి రంగుని చూసి దాని ప్రకారం ఐరన్ డెఫిషియన్సీనుని గమనిస్తారు. అలా టెస్ట్ ఎందుకు చేస్తారంటే రెడ్ బ్లడ్ సెల్స్‌లో ఉండేటువంటి హెమోగ్లోబిన్ రక్తం రంగునుని నిర్ణయిస్తుంది. అందుకే ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడుతుందో అప్పుడు రక్తం ఎర్రగా ఉండదు. సహజంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడు కళ్ళు లైట్ పింక్ కలర్‌లో ఉంటాయి. కానీ ఐరన్ డెఫిషియన్సీ ఏర్పడినప్పుడు కంటి రంగు తెలుపుగా మారుతుంది.

ఐరన్ డెఫిషియన్సీ లక్షణాలు : ఇక మనం ఐరన్ డెఫిషియన్సీ లక్షణాలు చూసేస్తే.. సెనసల్ హెల్త్ లంగ్ మరియు బ్లడ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం ఐరన్ డెఫిషియన్సీ మైల్డ్ లేక మోడరేట్‌గా ఉన్నప్పుడు ఎలాంటి లక్షణాలు కనబడవు. ఒకవేళ ఈ కండిషన్ సీరియస్‌గా ఉంటే కొన్ని రకాల లక్షణాలు కనపడతాయి అవి ఏంటంటే ఎక్కువగా అలసిపోవడం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడటం, ఛాతి నొప్పి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అయితే మరికొంతమందికి అర చేతులు, పాదాలు చల్లగా అవ్వడం, గోర్లు సరిగ్గా ఎదగకపోవడం, నాలుక ఇన్ఫ్లమేషన్‌కు గురవ్వడం వంటి లక్షణాలను కూడా ఉంటాయి.

ఐరన్ డెఫిషియెన్సీ ఉందని ఎలా తెలుసుకోవాలి.. ? ఒకవేళ మీరు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేదా సూచించినట్లుగా ఫుల్ బ్లడ్ కౌంట్ టెస్ట్ చేయించుకుంటే మీ రెడ్ బ్లడ్ సెల్స్ సైజ్, కలర్ వంటి వాటిని పూర్తిగా తెలుసుకోవచ్చు. అంతే ఈ విధంగా రక్తం వాల్యూమ్, వర్కంటేజ్ తెలుసుకోవడం వల్ల దానిలో ఉండేటువంటి హెమొగ్లోబిన్, ferritin లెవెల్స్ తెలుస్తాయి. ఈ లెవెల్స్‌లో ఉండే ప్రోటీన్‌లో ఐరన్ స్టోర్ అవుతుంది. ఈ విధంగా మనం శరీరంలో ఉండేటువంటి ఐరన్ శాతం గురించి తెలుసుకోవచ్చు.

ఐరన్ లెవెల్స్‌ను ఎలా పెంచుకోవాలి.. ? ఎప్పుడైతే ఐరన్ డెఫిషియన్సీనుని ఎదుర్కొంటారో అప్పుడు ఐరన్ ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలి. ఎన్నో రకాల ఆహార పదార్థాలు మన శరీరంలో ఐరన్‌ను పెంచడానికి సహాయపడతాయి. మయోనీ క్లినిక్ ప్రకారం రెడ్ మీట్, సీఫుడ్, డ్రై ఫ్రూట్స్, బీన్స్, పాలకూర వంటి ఆకుకూరలు, బ్రెడ్, పాస్తా వంటి ఐరన్ fortified cerealకు కూడా తీసుకోవచ్చు. ఈ రకమైన ఆహార పదార్థాలలో పుష్కలంగా ఐరన్ ఉంటుంది. కాబట్టి ఖచ్చితంగా ఇటువంటి ఆహార పదార్థాలను మీరు డైట్‌లో భాగంగా తప్పక తీసుకోండి.

అంతే కాకుండా ఐరన్ శాతం పెరగాలంటే మీ రోజువారి ఆహారంలో భాగంగా ఐరన్‌తో పాటు విటమిన్ సి కూడా తీసుకోవాలి. ఎందుకంటే విటమిన్ సి తీసుకోవడం వల్ల ఆహారం నుండి ఐరన్‌ను ఈజీగా అబ్సార్బ్ చేసుకుంటుంది. విటమిన్ సి, అస్కార్బిక్ యాసిడ్‌ను కూడా తీసుకోవచ్చు.

సప్లిమెంట్స్ తీసుకోవాల్సిన అవసరం ఉందా...? నిజానికి ఎలాంటి డెఫిషియన్సీతో అయినా బాధ పడుతుంటే మీ పరిస్థితి బట్టి సప్లిమెంట్స్ తీసుకోవాలి. అంటే ఒకవేళ మీకు అవసరం అయితేనే తీసుకోవాలి. అది కూడా డాక్టర్ ఇచ్చిన సూచనల మేరకు పాటించాలి. ఎప్పుడూ కూడా సప్లిమెంట్స్ స్వయంగా తీసుకోకూడదు. ఎప్పుడైతే ఐరన్ లెవెల్స్ బాగా తక్కువగా ఉంటాయో అప్పుడు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ మేరకు సప్లిమెంట్స్ తప్పకుండా తీసుకోవాలి. దాంతో పాటు మీరు ఎదుర్కొన్న డెఫిషియన్సీకు సంబంధించిన ఆహార పదార్థాలను తీసుకుంటూ ఉండాలి.

అగనంపూడి ఫార్మసిటీ కాలనీలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

గాజువాక, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరియు విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో లిఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలి అనే కార్యక్రమం పైన నిర్వాసితి కాలని ఫార్మాసిటీ గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకున్నారు. పలువురు వారి యొక్క సమస్యలను తెలియజేస్తూ ఇంత చెత్త పరిపాలన ఇప్పటివరకు ఏ ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు . అన్ని రేట్లు బాగా పెరిగిపోయాయని, నిరుద్యోగ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని , వీధిలైట్లు ఎక్కడ సరిగ్గా వెలగడం లేదని కొత్త లైట్లు ఎక్కడ వేయలేదని, ఫార్మాసిటీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో ఉద్యోగాలు కల్పించలేదని, మేజర్ సన్స్ పట్టాలు ఇవ్వలేదని మరి మగవాళ్ళు ఉన్న మేజర్ సన్స్ పట్టాలు ఇస్తున్నారు. మరి ఆడవాళ్ళు ఉన్న మేజర్ డాటర్స్ కి ఇళ్లస్థల పట్టాలు ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ అవ్వడం లేదని అవ్వకపోవడం వల్ల ఎటువంటి బ్యాంకు రుణాలు రావట్లేదని,బాధపడుతూ వివరించారు. అలాగే కార్పొరేటర్ స్థానికులైన సరే ఎటువంటి అభివృద్ధి పనులు చేయటం లేదని, ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని గత ప్రభుత్వం లో విజయం సాధించామని, ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షులు కర్రి దశేంద్ర మాట్లాడుతూ త్వరలోనే ప్రజలందరికీ మంచి రోజులు వస్తాయని రాష్ట్రమంతా కూడా తిరుగుబాటు ప్రారంభమైందని రేపు రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం అని, తెలుగుదేశం ప్రభుత్వం రాగానే ఈ సమస్యలన్నీ కచ్చితంగా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాడిన వెంకటరావు, మేడిశెట్టి వెంకటేష్, మొల్లికోటి, ఈగల కన్నారావు, కర్రి చినరాజు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను సమన్వయంతో సాఫీగా నిర్వహించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టభద్రుల నియోజక ఎం.ఎల్.సి.ఎన్నికలను పకడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని ఛాంబర్ నందు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై.. డిఆర్వో వెంకట రమణ మరియు ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా లో ఎన్నికల విజయవంతానికి సమన్వయంతో కృషి చేయాలని , మార్చి 13వ తేదీన జరిగే.. పట్టభద్రులు, ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

ఇప్పటికే నిర్దేశించిన తేదీల్లో ఎన్నికల నిర్వహణపై పోలింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. ఎన్నికలు జరిగే.. ఆయా మండలాలకు సంబంధించి సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను వెంటనే గుర్తించాలన్నారు. పోలింగ్ సిబ్బందిగా.. వారి సొంత మండలం కానీ, వారు ఓధులు నిర్వహించే మండలానికి కానీ.. ఓధులు కేటాయించకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని వసతులతో పాటు.. భద్రతా ఏర్పాట్లను కూడా సిద్ధం చేసుకోవాలన్నారు.

ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి పోలింగ్ సామగ్రి, స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల విషయంలో.. పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత కేంద్రాల్లో గట్టి భద్రతా చర్యను చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల భవనాలకు గట్టి భద్రత చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రత్యేక సూచనల మేరకు.. ఎన్నికల మోడల్ కోడ్ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు. సెన్సిటివ్, హై సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి.. ఆయా కేంద్రాలకు అదనపు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు తీసుకెళ్లేందుకు అవసరమైన వాహనాలను, రూట్ మ్యాప్ వేసుకుని.. ఆ ప్రకారంగా సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, మైక్రో అబ్జర్వర్ లను, రూట్ ఆఫీసర్లు, సెక్టార్ల ఆఫీసర్లు, లైన్ ఆఫీసర్లను నియమించాలన్నారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ.. గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికలను కూడా ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా అవసరమైన సదుపాయాలు, వసతులను వెంటనే తెలియజేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించి ప్రజలకు తెలియజేయాల్సిన అంశాలను ఎప్పటికప్పుడు ప్రెస్ , మీడియా రిలీజ్ చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి.వెంకటరమణ, నోడల్ అధికారులు, సెక్టర్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

జీవీఎంసీ 65 వార్డులో అక్రమ వసూళ్లను అరికట్టాలి

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక జోన్ లో 65 వ వార్డు లో అక్రమ వసూళ్లు మరియు నాసిరకం రోడ్లు పనుల అవినీతిపై జీవీఎంసీ ప్రధాన కమిషనర్ తక్షణమే స్పందించాలంటూ 65 వ వార్డు టిడిపి శ్రేణులు వైకాపా పాలకవర్గ సభ్యుల వార్డుల్లో భవన నిర్మాణదారులను బెదిరించి, వేధించి టౌన్ ప్లానింగ్ అండతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల జీవీఎంసీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గాజువాక టిడిపి కార్యాలయంలో శుక్రవారం 65వ వార్డు టిడిపి అధ్యక్షులు రట్టి వాసు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారి పొరాటానికి సంఘీభావం తెలియజేస్తూ అక్రమ వసూళ్ల రోడ్ల నిర్మాణాలు మరియు కాలవ నిర్మాణాలు నాసిరకం పనుల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాడం లో గాజువాక జోనల్ మున్సిపల్ కార్యాలయ ఉన్నతాధికారులతో పాటు అధికారులు విఫలమయ్యారని వారిపై తక్షణమే విశాఖ జీవీఎంసీ ప్రధాన కమిషనర్ తక్షణమే దృష్టి జరిపి తగు చర్యలు చేపట్టాలని అలాగే నిష్పక్షపాతంగా ఎసిబి దర్యాప్తుకు ఆదేశించాలని కోరారు . అనంతరం 65 వార్డు అధ్యక్షుడు రట్టి వాసు మాట్లాడుతూ 65వ వార్డు పై కా పా కార్పొరేటర్ సారథ్యంలో జరుగుతున్న నాసిరకం రోడ్లు, కాలువ నిర్మాణాలు, భవన నిర్మాణ అక్రమ వసూళ్లు మరియు 86 సర్వే నెంబర్లు జరుగుతున్న భూ అక్రమణలు, భూదందాలను విజిలెన్స్ అధికారులుతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు .జి.వి యం సి ఉన్నత అధికారులు తక్షణమే స్పందించాలని లేనియెడల జీవీఎంసీ కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అంగ కృష్ణ ,65వ వార్డ్ తెలుగు యువత అధ్యక్షుడు కంచిపాటి అప్పలరాజు ,గాజువాక నియోజకవర్గం బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పోతిన వెంకటేశ్వరావు, శివంగి నాగేశ్వరరావు, రట్టి జయమ్మ ,రట్టి సంతోష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

విద్యార్థినుల భోజనం మెనూ ప్రకారం ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన అంశంపై తనిఖీ చేసేందుకు జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి లింగరాజుపాలెం లో ఉన్న జ్యోతిబాయి పూలే బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లి తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాసంస్థలను అభివృద్ధి చేసేందుకు నాడు నేడు పథకంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అన్ని పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు సౌకర్యాలు పక్కాగా ఉండాలన్నారు.

అక్కడ వసతులను గూర్చి, బోధన గురించి అన్ని తరగతుల విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, బాత్రూంలు నిర్వహణ, భోజన సదుపాయం గురించి విద్యార్థులను విచారించారు. ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన అంశంపై అధికారులను ప్రశ్నించారు. ఆ హాస్టల్ నిర్వహణ పై వారిని వివరణ అడిగారు. బోధన సిబ్బంది ఎంతమంది ఉన్నారు వారి బోధన ఎలా ఉన్నది అన్నది కూడా ప్రశ్నించారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏమాత్రం లోపాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం పాఠశాల తుపాను భవనంలో నడుస్తున్నందున పక్కా భవనంలోనికి మార్పు పై గల అవకాశాలను గురించి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న భవనాలను పరిశీలించారు.

ప్రిన్సిపాల్ సస్పెన్షన్....

అన్ని విషయాలు పరిశీలించిన అనంతరం అసౌకర్యాలకు కారణమైన ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసినట్లు ఆమె తెలియజేశారు. అన్ని పాఠశాలలో కళాశాలలో మెరుగైన భోజన వసతి సౌకర్యాలు కల్పించేలా అందరికీ ఆదేశించినట్లు తెలిపారు.

ఉక్కు కార్మికులకు తీరని అన్యాయం

వేతన సవరణ చేయకపోతే ముట్టడికి సిద్ధం

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్. గాజువాక విశాఖ సమాచారం :విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఫిబ్రవరి చివరి లోపు వేతన సవరణ చేయక పోతే ప్లాంట్ ముట్టడి చేస్తామని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. కార్మికులకు వేతన సవరణలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ శుక్ర వారం ప్లాంట్ బీస్ గేటు వద్ద భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కార్మికులకు వేతన సవరణ చేయకుండా మనోధైర్యం కొల్పోయేలా చేస్తుందని ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం వ్యూహం పన్ని ప్రైవేటీకరణ యత్నాలను వేగవంతం చేస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టంని విధులు నిర్వహించి ప్లాంటు ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు కార్మికులు ముందుకొస్తున్నప్పటికి అందుకు తగ్గ వనరు లను సమకూర్చుటంలో యాజమాన్యం విఫలమైందన్నారు. అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ ఉక్కు కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, భద్రత ప్రమాణాలు పెంచాలని, నిర్వాసితులకు ఉపాధి. కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కారు రమణ, గొందేశి మహేశ్వరరెడ్డి, ఎస్ఏ.నాయుడు, గొందేశి ప్రభాకర్రెడ్డి, బి. వేణువర్మ, మొల్లి ఈశ్వరరావు, మంత్రి గోపినారాయణ, గంట్యాడ గురుమూర్తి, కొవిరి అవతారం, .డి.సాహూ, బీఎంకె. నాయక్, గోపిశెట్టి వెంకటరావు, పోలీస్ నాయుడు, వంశి, సుదర్శనరావు, అప్పలరెడ్డి, ఎంఎస్ఆర్. ప్రసాద్, హరనాథ్, కామరాజు, త్రిమూరులు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైకాపా ప్రభుత్వానికి త్వరలోనే తగిన గుణపాఠం :ప్రసాదుల

గాజువాక, (విశాఖ సమాచారమ్): మూడున్నర సంవత్సరాలుగా అవినీతి అసమర్థ పాలనతో ప్రజలను వేధిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాబోవు రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. 74 క్లస్టర్ ఇంచార్జ్ వియ్యపు కొండబాబు ఆధ్వర్యంలో వియ్యపు వాని పాలెం వద్ద ఇదేమి కర్మ ఈ రాష్ట్రానికి. అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి నయవంచన పాలనతో ఈ రాష్ట్ర అధోగతి పాలు అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి రొంగలి రమేష్. జిల్లా టీస్ సెల్ కార్యదర్శి మొల్లి. చిన్నోడు. జిల్లా టి ఎన్ టి యు సి కార్యదర్శి. వియ్యపు అప్పలనాయుడు.. జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి ఎన్.టి రమేష్ వార్డు అధికార ప్రతినిధి ఇల్లూరి శివప్రసాద్. 74వ నాయకులు కోన సన్నీ. వియ్యపు వెంకు రాయుడు. వియ్యపు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లిలో 2కే రన్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2023 సంవత్సరం ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలు దేశమంతా నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా అనకాపల్లిలో 2కె రన్ కార్యక్రమం ద్వారా డబ్బుని సక్రమంగా నిర్వహించుకునే ప్రవర్తన సురక్షితమైన పొదుపు మార్గంపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా లీడ్ బ్యాంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమన్వయంతో ఆర్బిఐ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో యు.బి.ఐ డివిజనల్ హెడ్ నటరాజన్, ఏపీజీబీ ప్రాంతీయ అధికారి ఎస్.బి.ఐ. డివిజనల్ హెడ్ బ్యాంకు మేనేజర్లు భాష్యం పబ్లిక్ స్కూల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2కె రన్ లో పాల్గొన్నారు. నటరాజన్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా జరుపుతున్న ఆర్థికపరమైన లావాదేవీలలో ప్రతి పౌరుడు, ఖాతాదారుడు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా డిజిటల్ బ్యాంకింగ్ సాంకేతికతపై నైపుణ్యం పెంచుకోవాలని, మోసపూరిత సందేశాలు వ్యక్తుల ఫోన్ సంభాషణలపై అప్రమత్తత అవసరమన్నారు. నగదు రహిత లావాదేవీల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి రూపే కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వాడకం, వ్యాపార నిర్వహణలో క్యూఆర్ కోడ్ ద్వారా నగదురహిత లావాదేవీలు వాడకం పెరగాలని సురక్షితమైన ఆర్థిక లావాదేవీలు ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగింది.

మూవీ మొఘల్ 'రామానాయుడు' వర్ధంతి. (ఫిబ్రవరి 18)

డాక్టర్ దగ్గుబాటి రామా నాయుడు జూన్ 6 1936 న ప్రకాశం జిల్లా కారంచేడులో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి వెంకటేశ్వర్లు. రామానాయుడికి ఒక అక్క, చెల్లెలు. మూడేళ్ల వయసులోనే తల్లి చనిపోయింది. ఏన తల్లి వద్ద పెరిగారు. ప్రాథమిక విద్య కారంచేడు, ఉన్నత విద్య చీరాలలో పూర్తిచేసి మద్రాసు ప్రెసిడెన్సి కాలేజ్ లో చేరారు. అయితే తండ్రి భాగస్వామిగా కారంచేడులో అప్పట్లో నిర్మించిన 'నమ్మిన బంటు' చిత్రం తాలూకా నిర్మాణాలకు శ్రద్ధగా పరిశీలించడం తో డాక్టర్ కావాలనుకున్న రామానాయుడు 'అనురాగం' చిత్రంతో నిర్మాతగా మారారు. రామానాయుడికి మామ కూతురు రాజేశ్వరి తో పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు సురేష్, వెంకటేష్. పెద్ద కొడుకు పేరు మీద సురేష్ ప్రొడక్షన్స్ స్థాపించారు. 1964లో ఎన్టీఆర్ కథానాయకుడిగా 'రాముడు భీముడు' చిత్రాన్ని నిర్మించి అఖండ విజయం అందుకున్నారు. 1971లో 'ప్రేమ్ నగర్' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం బాక్స్ఆఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. అపజయాలను అనుభవాలు గా పెల్యులాయిడ్ లోకి మార్చి మార్చి చూసుకుంటూ అంచెలంచెలుగా ఎదిగారు. కరెన్సీ నోటు మీదున్న భారతీయ భాషలన్నిటిలో సినిమాలు తీశారు. ఇంగ్లీష్ భాషలో కలిపి దాదాపు 135 చిత్రాలు నిర్మించిన ఘనత డి.రామానాయుడు ది. రామానాయుడు 21 మంది కొత్త దర్శకులను, అరుగురు హీరోలను, 12 మంది హీరోయిన్లను, 7 గురు సంగీత దర్శకుల్ని సినిమా రంగానికి చెందిన అనేక శాఖల్లోని మరెందరో టెక్నీషియన్లు తెలుగు చిత్రసీమకు పరిచయం చేశారు. ఆయన నిర్మించిన 'సూరిగాడు' (1993) ఇండియన్ సినోరమా లో ప్రదర్శించారు. రామానాయుడు 2013వ సంవత్సరంలో 'పద్మభూషణ్' ను అందుకున్నారు. 1999లో వీరు నిర్మించిన ఒరియా చిత్రం ఉత్తమ జాతీయ చలనచిత్ర పురస్కారానికి ఎంపికయ్యింది. 2010లో రామానాయుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. 1973లో వీరు నిర్మించిన 'జీవనతరంగాలు' చిత్రం ఫిలింఫేర్ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికైంది. అదేవిధంగా 1976 లో 'సోగ్గాడు' ఫిలింఫేర్ అవార్డు గెలుచుకుంది. 'అహనా పెళ్ళంట' చిత్రం రాష్ట్ర ప్రభుత్వం నంది స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకుంది. 2001 లో నిర్మించిన 'ప్రేమించు' చిత్రం రాష్ట్ర ప్రభుత్వం నుండి 5 నంది బహుమతుల గెలుచుకుంది. 1991 లో రామానాయుడు ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి విద్యార్థులకు, వృద్ధులకు, కళాకారులకు, సంస్థలకు విరాలాలు అందచేస్తున్న గొప్పవ్యక్తి. మానవ సేవే మాధవ సేవ అన్నది తన అభిమతమని తెలిపే రామానాయుడు తమ ట్రస్ట్ ద్వారా ఆటు కారంచేడు నుండి ఇటు హైదరాబాద్ దాకా సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు సర్వదా నిర్వహించారు. చిత్రాల నిర్మాతగా రామానాయుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు పొందారు. మీరు రాజకీయాలలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీ తరపున 1999లో బాపట్ల నుంచి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 2003లో ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం అందుకున్నారు. అత్యధిక చిత్రాల నిర్మాతగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో చోటు పొందిన మూవీ మొఘల్ రామానాయుడు 2015 ఫిబ్రవరి 18 న కన్నుమూశారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

దేవస్థానం రక్షణ గోడ నిర్మాణంపై స్థానికులు అడ్డగింత

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ తొమ్మిదో వార్డు సంజయ్ గాంధీ కాలనీ కొండవాలు ప్రాంతం, 275 సర్వేనెంబరు లో గత 20 సంవత్సరాలుగా అక్కడ ప్రజలు నివాసముంటున్నారు. సింహాచలం దేవస్థానం సంబంధించి గత కొద్ది నెలల క్రితం కొండ చుట్టూ రక్షణ గోడను నిర్మించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి, ఎంపీ నిధులతో రక్షణ గోడకు శంకుస్థాపన చేశారు. ఈ గోడ నిర్మాణ పనులు చేపట్టడంతో 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ కొండ ప్రాంతంలో సమస్య ఏర్పడింది. హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు అక్కడ ఉన్న తాటాకు ఇల్లు నేలమట్టం అయ్యాయి. మళ్లీ అక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి దేవస్థానం అధికారులు పర్మిషన్ ఇవ్వకపోవడంతో స్థలాలు అప్పటినుంచి ఖాళీగా మిగిలిపోయాయి. ఇప్పుడు ఆ స్థలాల చుట్టూ సింహాచలం దేవస్థానం అధికారులు జిగ్ జాగ్ మోడల్ గా చుట్టూ గోడ కట్టడానికి పునాదులు వేశారు. అయితే శుక్రవారం ఆ ప్రాంతవాసులు సింహాచలం దేవస్థానం సూపర్డెంట్ ను ఆయనతో వచ్చిన అధికారులను నిలదీ చుట్టుముట్టారు. నివసిస్తున్న ప్రజలు రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఇటువంటి వారి స్థలాలను దేవస్థానం అధికారులు చుట్టూ గోడ నిర్మించడం అన్యాయమని అన్నారు. ఈ విషయంపై తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, మూడు జిల్లాల ఇన్ఛార్జ్ వై.వి సుబ్బారెడ్డి దృష్టికి, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్క రమాని విజయనిర్మల వెంకటరావు, 9 వ వార్డు కార్పొరేటర్ కొరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. స్థానికులు మాట్లాడుతూ దేవస్థానం అధికారి శివారెడ్డి అక్కడ ప్రజలపై దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అతనిపై స్థానిక వైసీపీ నాయకులు అక్కరమాని విజయనిర్మల వెంకట్రావు దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని విజయనిర్మల వెంకట్రావు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మేము అండగా ఉంటామని పేర్కొన్నారు.

ఇక్కడ గోడ నిర్మిస్తే ధర్నా చేపడుతామని హెచ్చరించడంతో అక్కడ జరుగుతున్న పనులను అధికారులు నిలిపివేశారు . ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని అధికారులు తెలియపరిచారు. అంతవరకు ఈ పనులను నిలిపివేస్తామని అన్నారు. ఇదేవిధంగా హనుమంతువాక వరకు ఇలాంటి సమస్యలు ఉండవచ్చని అటుపంటివి ఉంటే మా దృష్టికి తీసుకురావాలని దేవస్థానం అధికారులు తెలియజేశారు. గత కొంతకాలంగా ఈ రక్షణ గోడ నిర్మిస్తున్నామని ఏ ప్రాంతంలో కూడా ఈ సమస్యను మేము ఎదుర్కోలేదని అన్నారు. స్థానిక నాయకులు సేనాపతి వెంకటేష్ మాట్లాడుతూ ఇక్కడ

మీరే జగనన్న సైన్యం : ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికల్లో విజయానికి వారధులుగా నిలిచే గృహ సారథులే జగనన్న సైన్యమని జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేట మండలం ఉర్లాంలో శుక్రవారం నిర్వహించిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమంలో కృష్ణదాస్ మాట్లాడారు. గృహ సారథు లప్పే గురుతర భాధ్యత ఉండని అన్నారు. వారంతా జగనన్న సైన్యంలా అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేసి పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సుపరిపాలనలో భాగంగా అభివృద్ధి సంక్షేమం రెండు ప్రగతి శ్రీ చక్రాల్లా పరుగులు పెడుతున్నాయన్నారు. ఇంతవరకూ ఏ ప్రభుత్వమూ అమలుచేయని సంక్షేమ కార్యక్రమాలను, గ్రామ సచివాలయాలు వంటి పాలనా వ్యవస్థలను అమలు నేస్తూ సీఎం జగన్ చరిత్ర సృష్టించారని అన్నారు. రైతుభరోసా కేంద్రాలు రైతులకు అన్ని దశల్లో అండగా నిలుస్తున్నాయని తెలిపారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఒకప్పుడు సంక్షేమ పథకాలు జన్మభూమి కార్యకర్తల ఖాతాల్లోకి.. వెళ్లిపోతుండేవని జగన్ తన పాలనలో ఈ విధానానికి చెక్ పెట్టారన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడంతో సీఎం జగన్ దేశంలోని ఇతర రాష్ట్రాల వారికి కూడా ఆదర్శంగా నిలిచారని అన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్నవారికి విషయాన్ని మళ్లీ గుర్తు చేస్తూ ఇంటింటికీ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించాలని సూచించారు. ఈ సమావేశంలోనే నరసన్నపేట మండల పార్టీ అధ్యక్షునిగా లుకలాపు రవిని నియమించి అతనిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ సురంగి నర్సింగరావు. ఎంపీపీ అరంగి మురళీధర్. జెడ్పీటీసీ చింతు అప్పన్నపాత్రో రామారావు, సర్పంచ్ పోలాకి నరసింహమూర్తి, ఎంపీటీసీ నడిమింట లక్ష్మి, కార్పొరేషన్ డైరెక్టర్లు బొబ్బాది ఈశ్వరరావు, తరాపు రంజిత్ కుమార్, వైస్ ఎంపీపీలు చింతల వెంకట రమణ, పాగోటి రాజారావు, పీఏసీఎస్ అధ్యక్షులు ప్రభాకర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు యాబాజి వెంకట రమణ, మండల వ్యవసాయ సంఘం అధ్యక్షుడు యాక్క కృష్ణంనాయుడు, జిల్లా అధికార ప్రతినిధి బార్జ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జర్నలిస్టు క్రికెట్ పోటీలు.. మొదటి స్థానంలో పరవాడ టీం

పరవాడ, (విశాఖ సమాచారమ్): జపహర్లాల్ నెహ్రూ పార్కుసిటిలో రెండు రోజులపాటు నిర్వహించిన రొంగలి కారు నాయుడు మెమోరియల్ జర్నలిస్టుల క్రికెట్ పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఏడు జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రికెట్ టీం మొదటి స్థానంలో నిలిచింది. ద్వితీయ తృతీయ స్థానాలను వెబ్ టైగర్స్, వెబ్ వారియర్స్ క్రికెట్ టీములు దక్కించుకున్నాయి. గెలుపొందిన విజేతలకు విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా"పి.పి. లాల్ కృష్ణ, డీజీఎం గిరిధర్ భక్తి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్, పరవాడ సీఐ పి. ఈశ్వరరావు ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందజేశారు. మాన్ ఆఫ్ ది సిరీస్ వెబ్ టైగర్స్ క్రికెట్ టీంకి చెందిన సుధీర్ దక్కించుకున్నారు. ఉత్తమ బౌలర్ అవార్డును పరవాడ క్రికెట్ టీంకి చెందిన రాజశేఖర్, దక్కించుకోగా ఉత్తమ బ్యాట్స్మెన్ అవార్డును అనకాపల్లి టీంకి చెందిన సతీష్ దక్కించుకున్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ను ఉద్దేశించి లాల్ కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులకు రాంకీ ఫౌండేషన్ సౌజన్యంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో జర్నలిస్టులు మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ జర్నలిస్టుల స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ లోకేష్ ,ఎమ్ డీ. రాజు, గెలుపొందిన విజేతల కెప్టెన్లు, వైస్ కెప్టెన్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ పెదరామ దేవాలయం లో శనివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగు పూజా కార్యక్రమాలు, ఏర్పాట్లపై అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయంలోని స్వామివారికి జరిగే వివిధ పూజా కార్యక్రమాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భంగా ఆలయం ఉదయం ఐదు గంటల నుండి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు మరియు రాత్రి 11:30 గంటల నుండి తె.,4:00 గం.,ల వరకు లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు నిర్వహిస్తారని ఈ అభిషేకాలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవచ్చన్నారు అనంతరం స్వామివారి కరపత్రాలను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొణతాల సత్యనారాయణ, మల్ల రాజా, కొణతాల భాస్కర్, బొడ్డేడ శంకర్రావు, కర్రి శ్రీనున్నారాయణ, కోరుమిల్లి పల్ల, మల్ల శ్రీను,కోరుమిల్లి అరుత్ర, పెంటకోట చిన్న, కర్రి నారాయణరావు, పథకం శెట్టి, పూర్ణచంద్రరావు, కొణతల దివాకర్, నూరిశెట్టి వినయ్, కొణతల భాను, తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్ పోర్టు నిర్వాసిత కాలనీల్లో కలెక్టర్ పర్యటన

విజయనగరం: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితుల సంతోషమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దానిలో భాగంగానే యుద్ధప్రాతిపదికన కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందేలా.. కాలనీల్లో అన్ని రకాల వసతులు సమకూరేలా పూర్తి స్థాయి పర్యవేక్షణతో చర్యలు చేపడుతున్నామని ఉద్ఘాటించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీవో సూర్యకళ పలువురు జిల్లా స్థాయి అధికారులతో కలిసి ఆమె శుక్రవారం నిర్వాసిత కాలనీల్లో పర్యటించారు. ముందుగా లింగాలవలస కాలనీని సందర్శించిన ఆమె మరడపాలెం, ముడసర్లపేట గ్రామాల ప్రజలతో మాట్లాడారు. అక్కడ కల్పించిన వసతులు, సౌకర్యాలపై ఆరా తీశారు. పిల్లల చదువు నిమిత్తం ఏర్పాటు చేసిన పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కాసేపు పిల్లలతో ముచ్చటించారు. అనంతరం లింగాలవలస కాలనీలో స్థానికుల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ భవనాలను, రామ మందిరాన్ని సందర్శించారు. ఇంకా మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా లింగాలవలస కాలనీలో కొలను నిర్మించి పిల్లలు ఆడుకునే విధంగా పార్కు తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచన చేశారు. రేషన్ పంపిణీకి సంబంధించి డీఎంయూ వాహనాలు కాలనీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

అన్ని ప్రభుత్వ సేవలూ నిత్యం అందేలా చర్యలు తీసుకోవాలని, స్థానికంగా పంచాయతీ సెక్రటరీని రోజులో ఒక పూట అందుబాటులో ఉంచాలని డీపీవోకు సూచించారు. వారంలో ఒక రోజు సచివాలయ సిబ్బంది కాలనీల్లో ఉండే విధంగా తాత్కాలికంగా కార్యాలయం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఆర్థిక లావాదేవీలకు సంబంధించి మొబైల్ ఏటీఎం అందుబాటులో ఉంచాలని, వీలుంటే శాశ్వత ఏటీఎం ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉపాధి కల్పనకు సంబంధించి చర్యలు తీసుకోవాలని డ్వామా అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ విభాగంలో స్థానిక యువతకు ప్రత్యేక శిక్షణ అందించాలని స్కిల్ డెవలప్మెంట్ అధికారిని ఆదేశించారు.

అనంతరం గూడెవుపలసలో పర్యటించిన కలెక్టర్ అక్కడ కల్పించిన మౌలిక వసతులను, నిర్మించిన భవనాలను పరిశీలించారు. ముందుగా స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి స్థానికంగా ఉన్న వారందరికీ ఫైలేరియాకు సంబంధించిన మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. కాలనీ సందర్శనలో భాగంగా కొంతమంది పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆర్డీవోను, స్థానిక తహశీల్దార్‌ను ఆదేశించారు. కాసేపు ఉండి కాలనీ వాసులతో గడిపి రావాలని ఈ సందర్భంగా ఆర్డీవో, ఇతర రెవెన్యూ అధికారులకు సూచించారు. పర్యటనలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, విజయనగరం ఆర్డీవో సూర్యకళ, డీపీవో నిర్మల కుమారి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు, పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఉపాధి హామీ పథకం విభాగ అధికారులు, ఐసీడీఎస్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

SRI SANKARAMATHAM, VISAKHAPATNAM.
INVITATION

Srirasthu Subhamasthu Avignamasthu

Sri Chandra Mouleeswaraya Namaha

JAYA JAYA SANKARA HARA HARA SANKARA

Sri Sankara Bhagavat Paadaachaarya Paramparaagata Moolamnaaya Sarvagnyapeetha
Sri Kanchi kamakoti Pithadheeswarulu Jagadguru Sri Sankaracharya of Kanchipuram

Sri Sri Sri Sankara Vijayendra Sarswathi Maha Swami Varu
Has been camping at Visakhapatnam being part of Dharma Vijaya Yatra
and has been blessing the devout.
On the occassion of His Holiness completing Visakhapatnam Yatra
citizens of Visakhapatnam are gratefully organizing

POURA ABHIVANDANA SABHA
at
AU CONVENTION CENTER,Beach Road,
from 5.00 PM onwards on Tuesday, 21-02-2023
We earnestly request the countless devotees with there family and friends
to take part in this auspicious function and be blessed by Sri Swami Varu

Your's in Devotional Service
Sri Sankara Matham.

CONTACT PHONE NUMBERS
98480 90255 | 98482 65155 | 91330 74370 | 98496 45932

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488